మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 68 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga
Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada





## తెలంగాణ అవతరణ వేడుకలకు సోనియాను ఆహ్వానించాం

### ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోనియా గాంధీతో సమావేశమయ్యారు. జూన్ 2న జరిగే రాష్ట్ర అవతరణ వేడుకలకు రావాల్సిందిగా ఆమెను ఆహ్వానించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. రాష్ట్ర అవతరణ వేడుకలకు

మిగతా 2లో..

## కేజ్రీవాల్ బెయిల్ పొడిగింపు అభ్యర్థన..

### అత్యవసర విచారణకు సుప్రీం నో



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): ఎన్నికల ప్రచారం నేపథ్యంలో మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పిటిషన్‌పై అత్యవసర విచారణను వెకేషన్ బెంచ్ తిరస్కరించింది. ఈ కేసుపై ఇప్పటికే చర్చలు జరిగాయని, ప్రస్తుతం తీర్పు రిజర్వ్‌లో

మిగతా 2లో..

# తమ ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ చేయం

### ఆ ఇద్దరి నేతలపై సీబీఐ విచారణ కోరమంటారా..?

### ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): ఫోన్ ట్యాపింగ్‌పైనా సీఎం రేవంత్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అధికార మార్పిడి తర్వాత చోటు చేసుకున్న అధికారుల బదిలీల్లో ఎస్ఐబీ కార్యాలయంలో కొన్ని వస్తువులు మిస్ అయినట్లు గుర్తించారని, ఈ క్రమంలోనే ట్యాపింగ్ వ్యవహారం బయటికి వచ్చిందని తెలిపారు. న్యూఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. ట్యాపింగ్ వ్యవహారంపై ఇప్పటి వరకు సమీక్ష జరపలేదన్న రేవంత్ రెడ్డి, అధికారులు వారి పని వారు చేసుకుంటూ పోతున్నారని చెప్పారు. పోలీసుల పనిలో జోక్యం చేసుకుంటే ఏం జరుగుతుందో తనకు తెలుసునన్నారు. అన్నింటికీ సీబీఐ విచారణ కోరే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు, ఫోన్ ట్యాపింగ్‌పై ఎందుకు కోరడం లేదని సీఎం ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ లాంటి కార్యకలాపాలు తమ ప్రభుత్వం చేయదని ముఖ్యమంత్రి చెప్పారు. తీవ్రవాదులు, జాతి వ్యతిరేక శక్తుల విషయంలో ఫోన్ ట్యాపింగ్ జరగొచ్చని, అందుకు సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే ఎస్ఐబీ అధికారులు కేంద్ర నిఘా సంస్థలతోనే నేరుగా మాట్లాడతారు తప్ప, తనతో కాదన్నారు. 1980, 90ల నుంచి సేకరించిన డేటా అంతా ఉందో లేదో? బ్యాకప్ కూడా ఉందో లేదా దాన్ని కూడా మాయం చేశారో అంతా దర్యాప్తు అధికారులకు తెలుస్తుందన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై విచారణకు పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు పారదర్శకంగా జరిగాయని ముఖ్యమంత్రి చెప్పారు. ఏ వ్యవస్థనూ ఇప్పటి వరకు దురుపయోగపర్చలేదన్న సీఎం రేవంత్, పక్కనున్న ఏపీలో ఎంత మంది అధికారులను మార్చారు? తెలంగాణలో ఎంత మందిని మార్చారో చూస్తే అర్థమవుతుందన్నారు. ఏ ఒక్క అధికారిపైనా ఎలాంటి ఆరోపణ రాలేదన్న సీఎం, ఒకవేళ అధికారులు తమకు అనుకూలంగా పని చేసి ఉంటే, ప్రతిపక్షాలు చూస్తూ కూర్చోవు కదా అన్నారు.

ఆ విషయాలన్నీ త్వరలోనే బయటపెడతా..

రాష్ట్రంలో కరెంట్ కోతలు లేవని

మిగతా 2లో..



# ‘భారాసకు వ్యతిరేకంగా పనిచేసే వారి ఫోన్లు ట్యాప్ చేశాం

### బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేశాం

### కాంగ్రెస్, బీజేపీకి సాయమందించే వారి ఫోన్లు ట్యాప్ చేశాం

### విద్యార్థి నేతలు, జర్నలిస్టులకు సంబంధించిన ఫోన్లూ..

### మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు సహకారంతోనే ఆపరేషన్ చేపట్టాం

### అదనపు ఎస్పీ భుజంగరావు వాంగ్మూలం

హైదరాబాద్,మే28 (జనంసాక్షి) ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీ భుజంగరావు వాంగ్మూలంలో మరిన్ని సంచలన విషయాలు బయటకు వచ్చాయి. దర్యాప్తు బృందానికి భుజంగరావు కీలక విషయాలు వెల్లడించారు. ‘భారాసకు వ్యతిరేకంగా పనిచేసే వారి ఫోన్లు ట్యాప్ చేశాం. మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు సహకారంతో ట్యాపింగ్ చేశాం. భాజపా, కాంగ్రెస్‌లకు ఆర్థికంగా సాయపడే వారి ఫోన్లు ట్యాప్ చేశాం. భారాసలో వ్యతిరేక స్వరం వినిపించే నేతల ఫోన్లు ట్యాప్ చేశాం. ఎస్‌ఓటీ, టాస్క్‌ఫోర్స్ సహకారంతో ఫోన్ ట్యాపింగ్ చేశాం. విపక్ష నేతలు, విద్యార్థి నేతలు, జర్నలిస్టుల ఫోన్లు ట్యాప్ చేశాం‘ అని భుజంగరావు చెప్పినట్లు సమాచారం. ‘విపక్ష నేతల కుటుంబసభ్యుల ఫోన్లు, వాహనాలు ట్రాక్ చేశాం. జీహెచ్‌ఎంసీ ఎన్నికల సమయంలో ట్యాపింగ్ చేశాం. మూడు ఉప ఎన్నికల సమయంలోనూ ట్యాపింగ్ చేశాం. మునుగోడులో భాజపా, కాంగ్రెస్ మద్దతుదారుల ఫోన్లు ట్యాప్ చేశాం. మాదాపూర్ ఎస్‌ఓటీ పోలీసుల మద్దతుతో ఆపరేషన్ చేపట్టాం. మళ్లీ భారాసను అధికారంలోకి తెచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం. భారాస నేతల సూచనలతో పలు సెటిల్‌మెంట్లు చేశాం. కంపెనీలు, వీఐపీలు, వ్యాపారవేత్తల వివాదాలు సెటిల్ చేశాం. రెండు ప్రైవేట్ ఆస్పత్రుల నుంచి భారీగా డబ్బు తరలించాం. భారాస నేతల ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ వాహనాల్లో డబ్బు తీసుకెళ్లాం‘ ‘రియల్టర్ సంధ్యా శ్రీధర్‌రావు ఎలక్టోరల్ బ్యాండ్లు కొనేలా చేశాం. మాట వినకపోతే కేసులతో ఇబ్బంది పెడతామని హెచ్చరించాం. కామారెడ్డి అసెంబ్లీ ఎన్నిక కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. వెంకటరమణారెడ్డి, రేవంత్ సోదరుడు కొండల్ రెడ్డిపై నిఘా పెట్టాం. పేపర్ లీకేజీపై కేటీఆర్‌ను విమర్శించిన వారి ఫోన్లు ట్యాప్ చేశాం‘ అని భుజంగరావు చెప్పినట్లు సమాచారం.

# బీజేపీ 200 సీట్లు దాటవు

### ఆ రాష్ట్రాల్లో బలమే లేదు.. 400 ఎలా వస్తాయ్ - మోడీ ప్రకటనలపై ఖర్గే మండిపాటు



అమృత్‌సర్,మే28 (ప్రజా మంటలు): భారతీయ జనతా పార్టీ ‘అబ్ కీ బార్ 400 పార్‘ నినాదంతో ఈసారి ఎన్నికల్లో దిగడం, ఇంతవరకూ జరిగిన ఆరు విడతల ఎన్నికలో దాదాపు లక్ష్యానికి చేరుకున్నామని క్లెయిమ్ చేసుకోవడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మంగళవారంనాడు స్పందించారు. 400 సీట్ల క్లెయిమ్ ‘బక్వాస్‘ అని కొట్టిపారేశారు. ఆ పార్టీకి 200 సీట్లు కూడా దాటవని చెప్పారు. అమృత్‌సర్‌లో మంగళవారంనాడు జరిగిన మీడియా సమావేశంలో ఖర్గే మాట్లాడుతూ, గత ఎన్నికలతో పోల్చుకుంటే ఈ ఎన్నికల్లో బీజేపీ సీట్లు తగ్గుతాయని, కాంగ్రెస్, 'ఇండియా' కూటమి లబ్ది పొందుతుందని చెప్పారు. అలాంటప్పుడు 400 సీట్లకు పైగా గెలుచుకుంటామని ఏ ఆధారంతో వాళ్లు (బీజేపీ) చెబుతున్నారని ప్రశ్నించారు. ‘మీరు (సీట్లు) తగ్గుతూ మేము పెరుగుతున్నాం. 400 సీట్లు మాట మరిచిపోండి. అదంతా నాన్సెన్స్. మీరు కనీసం ప్రభుత్వాన్ని కూడా ఏర్పాటు చేయలేరు. మీకు 200 సీట్లకు మించి రావు‘ అని ఖర్గే స్పష్టం చేశారు. తమిళనాడు, కేరళ, తెలంగాణలో బీజేపీ ఉనికే లేదని, కర్నాటక, మహారాష్ట్రలోనూ బలహీనంగా ఉందని, పశ్చిమబెంగాల్, ఒడిశాలో పోటీ ఉందని ఖర్గే స్పష్టంచేశారు.


# అధికారంలోకి వస్తే అవినీతిపరుల భరతం పడతాం : మోడీ

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): మూడోసారి అధికారంలోకి రాగానే అవినీతిపరుల భరతం పడతామని ప్రధాని మోడీ ఉద్ఘాటించారు. బెంగాల్‌లో రూ.3000 కోట్లు అవినీతి జరిగిందని, ఆ సొమ్మును రికవరీ చేస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. తమ హయాంలో అవినీతి అనేది లేకుండా చేశామన్న మోదీ.. 2004 నుంచి 2014 వరకు ఈడీ కేవలం రూ.34 లక్షలు సీజ్ చేస్తే.. ఎన్డీఏ హయాంలో 2014 నుంచి 2024 వరకు రూ.2,200 కోట్లు సీజ్ చేసినట్లు తెలిపారు. తమ ప్రభుత్వ అవినీతిని అరికట్టేందుకు ఎన్నో చర్యలు తీసుకుందన్నారు. ఏ రాజకీయ పార్టీతోనే, సిద్ధాంతాలతో సంబంధం లేకుండా అన్ని అవినీతి చేపలు గాలానికి

మిగతా 2లో..



## ప్రజా నాడి




# సుప్రీం కోర్టును కూల్చకండి

### సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్

### భవనాన్ని కూల్చే బదులు వేరేచోట కొత్తది కట్టాలని విజ్ఞప్తి



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు భవనాన్ని కూల్చవద్దని సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఉన్న భవనాన్ని కూల్చే బదులు.. వేరే చోట కొత్త భవనాన్ని నిర్మించాలని పిటిషనర్ పేర్కొన్నాడు. కేంద్ర ప్రభుత్వానికి, సుప్రీంకోర్టు రిజిస్ట్రీకి ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ప్రస్తుతం ఉన్నత న్యాయస్థానంలో 17 కోర్టు గదులు, రెండు రిజిస్ట్రార్ కోర్టు గదులు ఉన్నాయని, కేంద్రం మొత్తం భవనాన్ని కూల్చివేయబోతోందని, నాలుగు రిజిస్ట్రార్ కోర్టు గదులతో 27 కోర్టు గదులను పునర్నిర్మించేందుకు రూ. 800 కోట్లు వెచ్చించబోతోందని పిల్ పేర్కొంది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నిర్మించిన ముఖ్యమైన స్మారక భవనాలలో భారతదేశ

మిగతా 2లో..

# హమాస్‌పై దాడులు ఆపబోం

### రఫాపై దాడి చేయడం తప్పే..

### కానీ, అంతర్జాతీయ ఒత్తిడికి లొంగే ప్రసక్తే లేదు..!

### ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వ్యాఖ్యలు

### ఇజ్రాయెల్ దాడిపై ఐక్యరాజ్య సమితి ఆగ్రహం..!

హమాస్, మే 28 (ప్రజా మంటలు): రఫాపై ఇజ్రాయెల్ బలగాలు జరిపిన దాడిలో అమాయక పాలస్తీనియన్లు చనిపోవడం బాధకరం అని ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో దాడి చేసి తప్పు చేశామని పార్లమెంటులో ప్రకటించారు. సాధారణ ప్రజలకు ఎలాంటి హాని చేయకూడదని అన్ని రకాలుగా ప్రయత్నం చేసిన కూడా ఈ విషాదకర ఘటన జరిగిపోయిందన్నారు. దీనిపై దర్యాప్తు చేస్తామన్నారు. అలాగని అంతర్జాతీయ ఒత్తిడికి

మిగతా 2లో..



మొదటి పేజీ తరువాయి

## తెలంగాణ అవతరణ వేడుకలకు
# సోనియాను ఆహ్వానించాం
### ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

తెలంగాణ ప్రజల తరపున సోనియా గాంధీని ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాలకు వచ్చేందుకు సోనియా గాంధీ సూత్రప్రాయంగా అంగీకరించారని తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం తెలంగాణ ప్రజలకు గొప్ప పండుగ రోజు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా ప్రధాని మోదీకి పాకిస్థాన్ గుర్తొస్తుందని, పాకిస్థాన్ ప్రధాని పుట్టినరోజు వేడుకలకు ఎవరు వెళ్లారని ప్రశ్నించారు. మోదీ ఇష్టం మేరకు వెళ్లి పాక్ ప్రధానిని కౌగిలించుకున్నారని వ్యాఖ్యానించారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేయడం, రాజ్యాంగాన్ని మార్చడం అంశాలను లేవనెత్తితే, బీజేపీకి పాకిస్థాన్ గుర్తొస్తుందన్నారు. ఈ క్రమంలోనే 10 ఏళ్ల దేశ పురోగతి ప్రోగ్రెస్ కార్డును భారతీయ జనతా పార్టీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పదేళ్ల పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు గాంధీ కుటుంబాన్ని టార్గెట్ చేస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. దేశ ప్రధాని, ప్రధాని కుర్చీని కాంగ్రెస్ ఎప్పుడూ అగౌరవ పరచలేదని తెలిపారు. డిపాజిట్లు కూడా రానిచోట మెజారిటీ సీట్లు వస్తాయని బీజేపీ బీరాలు పలుకుతుందన్న మోదీ, గ్యారెంటీ యొక్క వారంటీ ఖతం అయ్యిందని ఎద్దేవా చేశారు. బీజేపీ మాటలు వినేందుకు దేశ ప్రజలు సిద్ధంగా లేరన్నారు. ఇండియా కూటమి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

### తమ ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ చేయం

సీఎం రేవంత్? రెడ్డి చెప్పారు. ఈదురు గాలుల కారణంగా చెట్లు పడిపోవడం, విద్యుత్ వినియోగం పెరగడం, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడంతో విద్యుత్ సరఫరాలో కొంత అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. పునరుద్ధరణ విషయంలో కొంత సమయం తీసుకుని ఉండొచ్చునన్నారు. గతంలో ఎన్నడూ లేనంత విద్యుత్ డిమాండ్ తెలంగాణలో పెరిగిందన్న ఆయన, అందుకు అనుగుణంగా ఎక్కడా సమస్యలు రాకుండా చేసినట్లు చెప్పారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత విద్యుత్‌కు సంబంధించిన అన్ని విషయాలు బయటపెడతామని స్పష్టం చేశారు.

### అధికారంలోకి వస్తే అవినీతిపరుల భరతం పడతాం : మోడీ



చిక్కుతాయని చెప్పారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) లాంటి దర్యాప్తు సంస్థల ప్రయత్నాలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బడా నేతలను సైతం దర్యాప్తు సంస్థలు వదిలిపెట్టడం లేదని ప్రజలు గుర్తించారని పేర్కొన్నారు. నల్లధనంపై తాము ఉక్కుపాదం మోపడం ద్వారా కరెన్సీ నోట్ల కట్టలు గుట్టలు గుట్టలుగా బయటకు కనిపించాయన్న నిజాన్ని ఎవరూ కాదనలేరని వ్యాఖ్యానించారు. పారదర్శకత, జవాబుదారీతనం, న్యాయం పట్ల నిబద్ధత ఉంటే సుపరిపాలన సాధ్యమని అభిప్రాయపడ్డారు. పెద్ద పెద్ద నేతలు జైలుకు వెళ్లారని, తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని నిరూపించామన్నారు.

# సుప్రీం కోర్టును కూల్చకండి

సుప్రీంకోర్టు భవనం ఒకటని, ప్రస్తుతం అద్దె ప్రాతిపదికన ప్రైవేట్ ఆస్తులలో పనిచేస్తున్న అనేక కోర్టులు, ట్రిబ్యునళ్లుచ, ప్రభుత్వ సంస్థలు ఉన్నాయని.. వాటికి వసతి కల్పించవచ్చని పిటిషన్‌లో పేర్కొన్నాడు. సుప్రీంకోర్టు భవనాన్ని కూల్చివేయడానికి బదులు మరో ప్రయోజనం కోసం ఉపయోగించాలని పిటిషనర్ కెకె రమేష్ స్పష్టం చేశారు. కొత్త భవనానికి సంబంధించిన నమూనాను కూడా కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు విడుదల చేయలేదని, ప్రజలతో పాటు బార్ అసోసియేషన్‌లతోనూ దీనిపై చర్చించలేదన్నారు. ప్రస్తుతం 17 కోర్టు రూమ్‌లు, రెండు రిజిస్ట్రీ రూమ్‌లు ఉన్నాయి. ఈ మొత్తం భవనాన్ని కూల్చివేసి రూ.800 కోట్లతో కొత్త భవనం నిర్మించాలని యోచిస్తున్నారు. ఇందులో 27 కోర్టు రూమ్‌లు, నాలుగు రిజిస్ట్రీ రూమ్‌లు నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేసింది. సుప్రీం కోర్టులో కేసుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నందున పదేళ్ల తర్వాత ఇవి కూడా సరిపోవు అని కేకే రమేష్ అనే వ్యక్తి తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

# హమాస్‌పై దాడులు ఆపబోం

లొంగే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ప్రధాని స్పష్టం చేశారు. అంతిమ విజయం సాధించే వరకు యుద్ధం ఎట్టి పరిస్థితిలో ఆపబోమని చెప్పుకొచ్చారు. కాగా, మరోవైపు హమాస్ కమాండర్లు ఉన్నారనే సమాచారంతోనే ఈ దాడి చేశామని ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. ఇక, రఫాపై దాడిని తక్షణం నిలిపివేయాలని ఒకవైపు అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీజే) ఆదేశాలు జారీ చేయగా.. ఇంకో వైపు.. అమెరికా సహా ప్రపంచమంతా యుద్ధం ఆపేయాలని కోరుతున్నా ఇజ్రాయెల్ పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో.. సురక్షిత ప్రాంతంగా ఇజ్రాయెలే ప్రకటించిన తల్ అల్ సుల్తాన్ ప్రాంతంలో దాడులు జరిగాయి. అప్పటికే అక్కడ గుడారాలు వేసుకుని ఉన్న పాలస్తీనా ప్రజలు 45 మంది మృతి చెందారు. 60 మందికి గాయాలయ్యాయి. ఇక, ప్రాణాలు కోల్పోయిన వారిలో సగం మంది మహిళలు, చిన్నారులే ఉన్నారు. ఈ దాడికి సంబంధించి హృదయ విదారక దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రపంచ దేశాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు, ఇజ్రాయెల్‌కు అత్యంత సన్నిహిత దేశాలైన అమెరికా, ఫ్రాన్స్ సహా స్పెయిన్, ఇటలీ, ఐర్లాండ్, నార్వే, ఈజిప్టు, ఖతార్, తుర్కియేలు తీవ్రంగా ఖండించాయి. అంతర్జాతీయ చట్టాలను గౌరవించడంతో పాటు తక్షణం కాల్పుల విరమణ పాటించాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ కోరారు. కాగా.. రఫాలో ఇజ్రాయెల్ దాడిని ప్రపంచ దేశాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. 45 మంది సామాన్య పౌరుల ప్రాణాలను బలిగొన్న ఈ ఘటనపై విమర్శలు వ్యక్తం చేస్తున్నాయి. దీనిపై ఐక్యరాజ్య సమితి ఇజ్రాయెల్ ప్రభుత్వ చర్యలపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ దారుణాలను ఆపాలని వార్నింగ్ ఇచ్చింది. అనేక మంది మృతికి కారణమైన ఇజ్రాయెల్ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని యూఎన్ వెల్లడించింది. గాజాలో అసలు సురక్షితమైన ప్రాంతమే లేదు.. ఈ ఘోరాన్ని తక్షణమే ఆపాలి అంటూ ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ కోరారు. కాగా, రఫాలో ఆదివారం రాత్రి ఇజ్రాయెల్ భీకర దాడులకు దిగింది. ఈ ఘటనలో 45 మంది పాలస్తీనా పౌరులు తమ ప్రాణాలను కోల్పోయారు. ఇందులో 200 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. దాడి జరిగిన తల్ అల్ సుల్తాన్ ప్రాంతాన్ని సురక్షితమైనదిగా ఇజ్రాయెలే వెల్లడించింది. దీంతో చాలా మంది ఇక్కడకు వచ్చి తలదాచుకోగా.. ఇప్పుడు ఆ ప్రాంతంపైనే దాడి చేయడంతో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అయితే, ఎంత హెచ్చరించినా ఇజ్రాయెల్ పద్దతి మార్చుకోవడం లేదు అని ఐరాస మానవ హక్కుల విభాగం హై కమిషనర్ వోల్కర్ టర్క్ అన్నారు. ఈ ఘటన జరిగిన ప్రాంతంలోని దృశ్యాలు చాలా భయానకంగా ఉన్నాయన్నారు.

### కేజ్రీవాల్ బెయిల్ పొడిగింపు అభ్యర్థన..

ఉందని బెంచ్ తెలియజేసింది. కేసు లిస్టింగ్‌కు సంబంధించిన తదుపరి చర్యలపై సీజేఐ నిర్ణయం తీసుకుంటారని పేర్కొంది.కేజ్రీవాల్ తరపు న్యాయవాది వేసిన పిటిషన్‌ను వెకేషన్ బెంచ్ విచారించింది. గత వారం మధ్యంతర బెయిల్ మంజూరుచేసిన బెంచ్ అత్యవసర విచారణ గురించి ఎందుకు ప్రస్తావించలేదని కేజ్రీవాల్ తరపు న్యాయవాది సింఘ్వీ (%ాఅఅస్త్రష్ట్రజఅ%) ని ప్రశ్నించింది. కేజ్రీవాల్ తన పిటిషన్‌లో బరువు తగ్గడం, కిడ్నీ సమస్యలకు సంబంధించిన ముఖ్యమైన వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిల్‌ను మరో ఏడు రోజుల పాటు పొడిగించాలని కోరారు.మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేశారు. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల్లో ప్రచారం నిర్వహించుకునేందుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అభ్యర్థించారు. దీంతో సర్వోన్నత న్యాయస్థానం మే 10న మధ్యంతర బెయిల్ మంజూరుచేసింది. జూన్ 2న ఆయన లొంగిపోయి తిరిగి జైలుకు వెళ్లాలని ఆదేశించింది.




# నరేంద్రమోడీకి ప్రజలతో సంబంధం లేదు
### కేవలం పరమాత్మతోనే ఆయనకు బంధం
### ఎన్నికల ప్రచారంలో రాహుల్ ఎద్దేవా

లక్నో,మే28 (ప్రజా మంటలు):
దేశ ప్రజలకు సేవ చేసేందుకు ఆ పరమాత్మే తనను పంపారని ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. మంగళవారం ఉత్తరప్రదేశ్‌లోని డియోరియాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహల్ మాట్లాడుతూ.. 'మనలో ప్రతి ఒక్కరూ జీవసంబంధమైన వారు. కానీ నరేంద్ర మోడీ జీవసంబంధమైన వారు కాదు. సేవ చేయడానికి ఆయనను పరమాత్మ పంపారు. అయితే రైతులు, కార్మికులకు సేవ చేసేందుకు పరమాత్మ ప్రధాని నరేంద్ర మోడీని పంపలేదు. కానీ అంబానీ, అదానీలకు సాయం చేయడానికే పరమాత్మ ఆయనను పంపారు' అని ఆయన ఎద్దేవా చేశారు. నిజంగా పరమాత్మ మోడీని పంపి ఉంటే ఆయన పేదలు, రైతులకు సాయపడేవారని రాహుల్ చెప్పారు. బడా పారిశ్రామికవేత్తలు, సంపన్నుల సేవలో మోడీ తరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి ప్రజా సమస్యల్ని కాషాయనేతలు విస్మరిస్తున్నారని రాహుల్ ఆరోపించారు.

# కోర్టులంటే తృణమూల్‌కు లెక్కలేదు
### తీర్పులను కూడా వక్రీకరిస్తున్నారు
### తీర్పులను అమలు చేసేది లేదని బెదిరింపులు
### అవినీతి రహిత పాలన తట్టుకోలేకపోతున్న విపక్షాలు
### బెంగాల్,జార్ఖండ్ ప్రచారంలో ప్రధాని మోడీ



కోల్‌కతా,మే28(ప్రజా మంటలు):
తృణమూల్‌కు న్యాయస్థానాలంటే లెక్కలేదని, కోర్టు తీర్పులను ఖాతరు చేయడం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. పశ్చిమబెంగాల్‌లోని జాదవ్‌పూర్, బారాసత్‌లో మంగళవారంనాడు సుడిగాలి ప్రచారంలో తృణమూల్ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. కోర్టుల తీర్పులను అమలు చేసేది లేదని టీఎంసీ చెబుతుండటంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తమకు అనుకూలంగా తీర్పులు ఇవ్వని న్యాయమూర్తులపై గూండాలను సైతం ఉసిగొలుపుతారా? అని ప్రశ్నించారు.పశ్చిమబెంగాల్‌లో 2010 నుంచి వివిధ వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఓబీసీ స్టాటస్‌ను కోల్‌కతా హైకోర్టు ఇటీవల తోసిపుచ్చింది. ఈ తీర్పును మమతా బెనర్జీ తప్పుపట్టారు. తీర్పు తమకు ఆమోదయోగ్యం కాదన్నారు. కోర్టు తీర్పుపై బీజేపీ ప్రభావం కనిపిస్తోందని ఆరోపించారు.




2010 తర్వాత మంజూరు చేసిన ఈబీసీ సర్టిఫికెట్లు చెల్లవంటూ కోల్‌కతా హైకోర్టు తీర్పు ఆమోదయోగ్యం కాదని టీఎంసీ ప్రకటించడం తనకు దిగ్భ్రాం÷-రతి కలిగించిందని ఎన్నికల ప్రచార సభలో మోదీ చెప్పారు. తమ మోసాలు, అబద్దాలు బహిర్గతం కావడం టీఎంసీకి ఇష్టం ఉండదని, న్యాయవ్యవస్థ పట్ల, రాజ్యాంగం పట్ల వారికి విశ్వాసం లేదా? అని ప్రశ్నించారు. తమ మోసాలు బయటపెట్టిన న్యాయమూర్తులపై కూడా గూండాలను ఉసిగొల్పుతారా అనేది తాను తెలుసుకోవాలనుకుంటున్నానని అన్నారు. కేవలం తమ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకే రామకృష్ణ మిషన్, భారత్ సేవాశ్రమ్ సంఘ్ సాధువులకు వ్యతిరేకంగా
మమతా బెనర్జీ ఇటీవల కామెంట్లు చేశారని మోదీ తప్పుపట్టారు. పశ్చిమబెంగాల్‌లో పౌరసత్వ సవరణ చట్టాన్ని (సీఏఏ) అమలు చేసేది లేదని మమత చెబుతున్నారని, అయితే సీఏఏ అమలును ఎవరూ ఆపలేరని, చట్టానికి ప్రజల నుంచి అసాధారణమైన మద్దతు ఉందని చెప్పారు. సీఏఏ అనేది ప్రజలకు పౌరసత్వం ఇచ్చే చట్టమే కానీ, ఊడలాక్కునే చట్టం కాదన్నారు. కేవలం ఓటు బ్యాంకు కోసం సీఏఏపై టీఎంసీ తప్పుడు సమాచారం ప్రచారం చేస్తూ ప్రజలను భయపెడుతోందని వివరించారు.
ఇకపోతే అవినీతిరహిత పాలన అందిస్తున్నందుకు ప్రతిపక్ష నేతలు తనపై కోపం పెంచుకున్నారని ప్రధాని మోదీ అన్నారు. దేశంలో మళ్లీ అవినీతి రాజ్యం తెచ్చేందుకు తనను ప్రధాని పదవి నుంచి దింపేయాలని కుట్రలు పన్నుతున్నట్లు మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మంగళవారం జార్ఖండ్‌లోని దుమ్కాలో జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. 'జార్ఖండ్ లోని జేఏఎం ప్రభుత్వం అనేక కుంభకోణాలు చేసి డబ్బు సమకూర్చుకుంటోంది. జేఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీబహిరంగంగా నన్ను బెదిరిస్తున్నాయి. మోదీని తొలగించి మళ్లీ స్కాంలు చేయాలనుకుంటున్నారు. జేఎంఎం, కాంగ్రెస్‌లు జార్ఖండ్‌ను అన్ని విధాలుగా లూటీ చేస్తున్నాయి. ఇక్కడ చాలా అందమైన పర్వతాలు ఉన్నాయి. కానీ జార్ఖండ్‌లో బయటపడుతున్న నోట్ల పర్వతాల గురించే దేశం మాట్లాడుతోంది. జేఎంఎం, కాంగ్రెస్ వ్యక్తుల ఇళ్లల్లో నోట్లకట్టలు పట్టుబడుతున్నాయి. ఇంత డబ్బు మద్యం కుంభకోణం నుంచి, టెండర్ స్కాం నుంచి, మైనింగ్ స్కాం నుంచి వస్తోంది. ప్రతిపక్ష నేతలు సైనికుల భూమిని సైతం వదల్లేదు. భూములను లాక్కోవడానికి వారు తమ తల్లిదండ్రుల పేర్లను మార్చుకున్నారు. రాష్ట్రంలో పేదలు, గిరిజనుల భూములు కబ్జా అయ్యాయి. వీరి చెర నుంచి జార్ఖండ్‌కి విముక్తి లభించాలి'అని మోదీ వ్యాఖ్యానించారు.ముస్లిం రిజర్వేషన్ అంశంపై ప్రతిపక్షాలపై విరుచుకుపడిన మోదీ తాను జీవించి ఉన్నంత కాలం ఓబీసీల రిజర్వేషన్లను లాక్కోలేరని అన్నారు. 'ఇండియా కూటమి నేతలు ముస్లింలకు మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇస్తారు. మోదీ జీవించి ఉన్నంత కాలం గిరిజనులు, దళితులు, వెనకబడిన తరగతుల రిజర్వేషన్లను లాక్కోలేరు. హిందూ, ముస్లిం అంశం తీసుకొచ్చి నాపై అనవసర ఆరోపణలు చేస్తున్నారు. కమలంపై ఎంత బురదజల్లితే అంత వికసిస్తుంది' అని మోదీ పేర్కొన్నారు. జూన్ 1న చివరి దశ లోక్‌సభ ఎన్నికలు జరగనుండగా.. ఫలితాలు జూన్ 4న వెలువడనున్నాయి.



# పోస్టల్ బ్యాలెట్ లెక్కింపులో ఇసి సడలింపులు
### అభ్యంతరం వ్యక్తం చేసిన వైసిపి నేత పేర్ని నాని

అమరావతి,మే28(ప్రజా మంటలు):
పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో నిబంధనలను సడలిస్తూ సీఈవో ప్రత్యేక గైడ్‌లైన్స్ ఇవ్వడం పట్ల వైసీపీ నేత పేర్ని నాని అభ్యంతరం వ్యక్తం చేశారు. అన్ని రాష్ట్రాలకు పోస్టల్ బ్యాలెట్ కవర్లు, 13ఏ, 13బీ నిబంధనలను పంపించారని తెలిపారు. గెజిటెడ్ అధికారి సంతకం పెట్టి స్టాంప్ వేయాలని.. స్టాంప్ లేకపోయినా, చేత్తో రాయకపోయినా సరే ఆమోదించబోమని చెప్పారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు కొత్తగా అలా స్టాంప్ వేయకపోయినా.. చేత్తో రాయకపోయినా సరే ఆమోదించాలని అన్నారని తెలిపారు. దేశంలోని ఏ రాష్ట్రంలో నిబంధన ఏపీలోనే ఎందుకు తీసుకొచ్చారని ప్రశ్నించారు, ÷ంద్ర ఎన్నికల సంఘంలో లేని సడలింపులు ఇక్కడే ఎందుకు ఇచ్చారని పేర్ని నాని ప్రశ్నించారు. ఈసీ నిబంధనల వల్ల ఓటు రహస్యత ఉండదని అభిప్రాయపడ్డారు. ఒక పార్టీ కోరగానే ఇలాంటి గైడ్‌లైన్స్ ఎలా ఇస్తారని నిలదీశారు. ఎక్కడా లేని సర్క్యులర్ ఇవ్వడం ఎంత వరకు సమంజసమని అడిగారు. ఈ నిబంధనలపై పునరాలోచించాలని కోరారు.

# అధికారి హత్యకేసులో డేరాబాబాకు ఊరట
### నిర్దోషిగా ప్రకటించిన హర్యానా కోర్టు

చంఢగీఢ్,మే28((ప్రజా మంటలు):



గుర్మీత్ రాం రహీం సింగ్ (డేరా బాబా)కు భారీ ఊరట లభించింది. ఓ మాజీ అధికారి హత్య కేసులో డేరాబాబాను నిర్దోషిగా హర్యానా కోర్టు మంగళవారం ప్రకటించింది. హర్యానాలోని సిర్సాలో ఉన్న డేరా సచ్చా సౌదా ఆశ్రమం మాజీ అధికారి రంజిత్ సింగ్ జులై 10, 2002న హత్యకు గురయ్యారు. ఈ హత్య కేసులో డేరా బాబాతోపాటు, మరో నలుగురిపై తానేసర్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. 2003లో ఈ హత్యకేసును విచారణ దర్యాప్తు చేయాలని చండీగఢ్ హైకోర్టు సిబిఐను ఆదేశించింది. విచారణ అనంతరం డేరాబాబాతోపాటు జస్బీర్ సింగ్, సబ్దిల్‌సింగ్, క్రిషన్‌లాల్, అవతార్‌సింగ్‌లకు సిబిఐ ప్రత్యేకకోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఈ శిక్షను డేరాబాబా హైకోర్టులో సవాల్ చేశారు. ఈరోజు హైకోర్టు ఇచ్చిన తీర్పుతో రంజిత్‌సింగ్ హత్యకేసులో 21 ఏళ్ల సుదీర్ఘకాలం తర్వాత డేరాబాబా నిర్దోషిగా తేలారు.

# పాట్నా కాలేజీలో దారుణం - పాత కక్షలతో విద్యార్థి హత్య

పాట్నా,మే28 (ప్రజా మంటలు):

పాట్నా కాలేజీలో దారుణం జరిగింది. బీఎన్ కాలేజీలో ఒకేషనల్ కోర్సులో ఇంగ్లీస్ చదువుతున్న థర్డ్ ఇయర్ విద్యార్థి హర్ష్ రాజ్(22)ను ముసుగులు ధరించిన 10-15 మంది దుండగులు కర్రలతో కొట్టి హతమార్చారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి ప్రధాని నిందితుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. గతేడాది దాండియా సందర్భంగా జరిగిన గొడవకు చెందిన పాత కక్షతో యువకుడి జీవితాన్ని అగంతకులు బలి తీసుకున్నట్లుగా పోలీసులు భావిస్తున్నారు. సోమవారం పరీక్ష రాయడానికి సుల్తాన్‌గంజ్ లా కాలేజీకి రాగా.. అక్కడ ముసుగులు ధరించిన దుండగులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. కర్రలతో తీవ్రంగా గాయపరిచారు. సమాచారం అందుకున్న పోలీసులు.. సంఘటనాస్థలికి చేరుకుని హుటాహుటినా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ హర్ష్ రాజ్ ప్రాణాలు వదిలాడు.గతేడాది దసరా సందర్భంగా జరిగిన దాండియా కార్యక్రమంలో జరిగిన గొడవతో ఈ దాడి జరిగిందని పోలీసులు తెలిపారు. రెండు గ్రూపుల మధ్య ఘర్షణ జరిగిందని.. ఆ సమయంలో ఉద్రిక్తత చోటుచేసుకుందన్నారు. ఆ నాటి ఘర్షణే ఈ హత్యకు దారితీసిందని పేర్కొన్నారు. 302 సెక్షన్ (హత్య) కింద కేసు నమోదు చేసినట్లు సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. ఈ కేసును విచారించేందుకు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌ని ఏర్పాటు చేసామని పేర్కొన్నారు. ఇక ప్రధాన నిందితుడు చందన్ యాదవ్ నేరాన్ని అంగీకరించాడని తెలిపారు. మిగతా నిందితుల్ని పట్టుకునేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ దాడికి జరిగిన ప్రదేశంలోని సీసీ కెమెరాలలోని ఫుటేజీని పోలీసులు సేకరిస్తున్నారు. బాధితుడ్ని దుండగులు కర్రలతో కొట్టినట్లుగా వీడియోలో కనిపించింది. విజువల్స్‌లో ఉన్న మిగతా నిందితుల్ని కూడా పట్టుకుంటామని వెల్లడించారు. విద్యార్థి హత్య బాధాకరమని బీహార్ మంత్రి అశోక్ చౌదరి తెలిపారు. దోషుల్ని కఠినంగా శిక్షిస్తామని ప్రకటించారు.ఈ ఘటనపై నితీష్ కుమార్ నేతృత్వంలోని బీజేపీ-జేడీయూ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఇది చాలా దురదృష్టకరమని.. ఎన్‌డీఏ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి శాంతిభద్రతలు రోజురోజుకు దిగజారిపోతున్నాయని ధ్వజమెత్తాయి. పరిపాలన చేతగావడం లేదని%ొ% దోషులను త్వరగా అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రతిపక్ష నాయకుడు తేజస్వి యాదవ్ డిమాండ్ చేశారు.

# మండి బిర్యానీ తిని కుటుంబమంతా ఆస్పత్రి పాలు

## షాద్‌నగర్‌లో ఫ్యామిలీ రెస్టారెంట్ ఘటన

షాద్‌నగర్,మే28(ప్రజా మంటలు):ఫంక్షన్, ఈవెంట్ ఏదైనా సరే.. బిర్యానీ చాలా కామన్ అయిపోయింది. పుట్టినరోజు, పెళ్లిరోజులకే కాదు.. ప్రమోషన్ వచ్చినా బిర్యానీనే.. క్రికెట్ లో ఫేవరెట్ టీమ్ గెలిచినా బిర్యానీనే. పరీక్షలు పాసైతే బిర్యానీ.. ఫెయిలైనా ఆ బాధలోనూ బిర్యానీనే తింటున్నారు. ప్రతిదానికి బిర్యానీనే తింటుండటానికి తోడు.. కుప్పలు తెప్పలుగా బిర్యానీ సెంటర్లు వెలిశాయి. నాణ్యత లేని ఆహారం, వ్యాపారంలో లాభమే ప్రధాన ధ్యేయంగా.. నిల్వ ఉంచిన, కుళ్లిన ఆహారాలను పెడుతుండటంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. తాజాగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో ఒక కుటుంబం మండి బిర్యానీ తిని అనారోగ్యం పాలైంది. పెళ్లిరోజును సెలబ్రేట్ చేసుకునేందుకు ఓ వ్యక్తి తన కుటుంబంతో కలిసి ఒక ఫ్యామిలీ రెస్టారెంట్ కు వెళ్లాడు. అక్కడ అందరూ మండి బిర్యానీ ఆర్డర్ చేసి తిన్నారు. అంతా బానే ఉంది. కానీ కొద్దసేపటికే వారందరికీ వాంతులు, విరోచనాలు మొదలయ్యాయి. ఎలాగొలా ఆస్పత్రిలో చేరారు. అప్పరెడ్డిగూడా గ్రామం కావాలి నరేందర్ కుటుంబానికి ఎదురైన పరిస్థితి ఇది. మే 22న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. బుధవారం రాత్రి 9 గంటలకు నరేందర్ తన ఫ్యామితో కలిసి షాద్ నగర్ లో ఉన్న సాయిబాబా ఫ్యామిలీ రెస్టారెంట్ కు వెళ్లి.. ఎంచక్కా మండి బిర్యానీ తిన్నారు. అక్కడి నుంచి ఇంటికి వెళ్తుండగా.. వరుసగా ఒక్కొక్కరికి వాంతులు, విరేచనాలు మొదలయ్యాయి. వెంటనే శంషాబాద్ లో ఉన్న ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. నరేందర్ కు రక్తపు వాంతులు, విరేచనాలు కావడంతో ఐసీయూలో చికిత్స తీసుకుంటున్నాడు. నరేందర్ సహా 8 మంది.. భార్య మంగమ్మ, దీక్షిత, తన్విక, అనిరూద్, అభిలాష్, జోష్ణ, సాయి, శ్రీకర్ లు అస్వస్థతకు గురయ్యారు. వారందరికీ చికిత్స చేసిన వైద్యులు ఫుడ్ పాయిజన్ అయినట్లు తెలిపారు. నాణ్యత లేని ఆహారం తిన్నందునే అస్వస్థతకు గురైనట్లు నిర్ధారించారు.



# టైటాన్ తరహాలో మరో సాహస యాత్ర..!

## (టైటాన్ మినీ జలాంతర్గామి)

వాషింగ్టన్: టైటానిక్ నౌక శకలాలను చూసేందుకు ఐదుగురితో బయలుదేరి వెళ్లి గల్లంతైన టైటాన్ మినీ జలాంతర్గామి విషాదాంతం సంగతి తెలిసిందే.ఆ ఘటన ప్రపంచవ్యాప్తంగా సంచనలం సృష్టించింది. ఇప్పుడు అదే తరహాలో ఇద్దరు వ్యక్తులతో మరో యాత్రకు రంగం సిద్ధమవుతోంది. అమెరికాలోని ఒహాయోకు చెందిన రియల్ ఎస్టేట్ ఇన్వెస్టర్ లారీ కానర్.. ఈ సాహస యాత్రను సురక్షితంగా పూర్తిచేయొచ్చని నిరూపించాలనుకుంటున్నారు. ఈసారి ట్రిటాన్ సబ్‌మెరైన్స్ ( సహ వ్యవస్థాపకుడు పాట్రిక్ లాహేతో పాటు లారీ.. సముద్రంలో 12,400 అడుగుల లోతు వరకు వెళ్లనున్నారు. ఈమేరకు ఆయన ఓ అంతర్జాతీయ మీడియా సంస్థతో మాట్లాడారు. "మహాసముద్రం ఎంతో శక్తివంతమైనదే అయినా.. సరైనమార్గం లో వెళితే అదొక అద్భుతమని, జీవితాన్ని మార్చేస్తుందని తెలియజేయాలని అనుకుంటున్నాను. ఈ మినీ జలాంతర్గామి రూపకల్పనకు పాట్రిక్ పదేళ్లకు పైగా కష్టపడ్డారు. గత ఏడాది టైటాన్ పేలుడు వార్త వినగానే వెంటనే నేను పాట్రిక్‌కు కాల్ చేశాను. దానికంటే మెరుగైన వెస్సెల్‌ను తయారుచేయాలని చెప్పాను" అని కానర్ వెల్లడించారు. లాహే మాట్లాడుతూ.. "పదేపదే సురక్షిత ప్రయాణాలు చేయగల, టైటాన్‌కు విరుద్ధమైన వాహక నౌకను చేయగలరని ప్రపంచానికి చాటిచెప్పాలని కానర్ నాకు చెప్పేవారు" అని తెలిపారు. అయితే వారి ప్రయాణం ఎప్పు డు ఉంటుందో తెలియాల్సి ఉంది. గత ఏడాది జూన్‌లో అట్లాం టిక్ మహాసముద్రంలో సుమారు 13 వేల అడుగుల లోతులోని టైటానిక్ నౌక శకలాలను చూసేందుకు ఐదుగురు పర్యాటకులతో బయల్దేరిన టైటాన్ మార్గమధ్యలోనే పేలిపోయింది. టైటానిక్‌కు సుమారు 480 మీటర్ల దూరంలో ఈ ప్రమాదం జరిగిందని గుర్తించారు. అందులోని ఆక్సిజన్ నాలుగు రోజులకు (96 గంటలకు) సరిపడా ఉండటంతో ఉద్ధృతంగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించినప్పటికీ.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అప్పటినుంచి ఈ మినీ జలాంతర్గామి సంస్థ ఓషన్‌గేట్ తన సాహసయాత్రలను నిలిపివేసింది. ఆ ఘటనలో ఓషన్‌గేట్ సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి స్టాక్టన్ రష్ కూడా ప్రాణాలు కోల్పోయారు. టైటాన్ యాత్రకు ముందూ, తర్వాత దాని భద్రతా ప్రమాణాలపై అనుమానాలు వ్యక్తంచేస్తూ విమర్శలు చేసినవారిలో లాహే కూడా ఒకరు కావడం గమనార్హం.

# నిజామాబాద్ జిల్లా యువకుడి బరితెగింపు

### స్కానింగ్ కు వచ్చే మహిళలపై వికృత చేష్టలు
### న్యూడ్ ఫోటోలతో ఆపరేటర్ బెదిరింపు
### తన మాట వినకుంటే సోషల్ మీడియాలోకి ఫోటోలు
### బాధిత మహిళ పోలీసుకు ఫిర్యాదు
### రంగంలోకి దిగిన పోలీసులు, కేసు నమోదు

నిజామాబాద్, మే 28 (ప్రజా మంటలు):

నిజామాబాద్ జిల్లా అయ్యప్ప స్కానింగ్ సెంటర్ ఆపరేటర్ బరి తెగించారు. స్కానింగ్ సెంటర్ కు వచ్చే మహిళలపై వికృత చేష్టలు చేయడం మొదలు పెట్టాడు. స్కానింగ్ కు వచ్చే మహిళలు, యువతుల న్యూడ్ ఫోటోలు, వీడియోలను వారి తెలియకుండా చిత్రీకరించేవాడు. అతని కామానికి పసిగట్టలేని మహిళలు, యువతులు స్కానింగ్ చేస్తున్నాడు అనుకునేవారు. డాక్టర్ స్కానింగ్ రాసాడు.. స్కానింగ్ సెంటర్ కు వెళ్లామా.. తీసుకున్నామా.. వైద్యుడి దగ్గర చెకప్ చేయించుకుని మందులు తీసుకుందామా.. అనే అలోచనలోనే ఉంటారు. అలాంటి వారిని టార్గెట్ చేసి, స్కానింగ్ సెంటర్ ఆపరేటర్ తన వికృత బుద్దిని చూపించుకున్నాడు. యువతుల, మహిళల న్యూడ్ ఫోటోలు తీసి వారికి చూపించడం మొదలు పెట్టాడు. దీంతో భయంతో మహిళలు అతని వద్దకు వెళ్లేవారిపై తన కామాన్ని తీర్చుకునేవాడు. అలా కొద్దిరోజులుగా తన వ్యవహారం కొనసాగించాడు.తన మాట వినకుంటే వారి సోషల్ మీడియా లో వైరల్ గా ఫోటోలు పెట్టి ఇంకా వీడియోలు కూడా వున్నాయంటూ బెదిరించేవాడు. అయితే ఓ మహిళకు ఫోన్ ఇతని వద్దనుంచి ఫోన్ కాల్ వచ్చింది. నీ ఫోన్ చెక్ చేస్కో అంటూ



మాట్లాడాడు. తన ఫోన్ చెక్ చేసుకున్న మహిళ షాక్ కు గురైంది. తన న్యూడ్ ఫోటోలు రావడంతో భయాందోళనకు గురైంది. అయితే మళ్లీ స్కానింగ్ సెంటర్ ఆపరేటర్ నుంచి కాల్ రావడం ఆమెను తను చెప్పినట్లు చేయాలని బెదిరించాడు. ఈ విషయం ఎవరికి చెప్పకూడదని చెప్తే వీడియోలు కూడా బయట పెడతానని చెప్పాడు. అయితే బాధిత మహిళ పోలీసుకు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఫోటోలు వైరల్ గా మారడంతో న్యూడ్ ఫోటో ల చిత్రీకరణ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయ్యప్ప స్కానింగ్ సెంటర్ కు నోటీసు లు జారీ చేశారు. వివరణ ఇవ్వాలని జిల్లా వైద్య అధికారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ వ్యవహారం నిజామాబాద్ లో చర్చకు దారితీసింది. స్కానింగ్ సెంటర్లకు వెళ్లాలంటే మహిళలు, యువతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పల్నాడులో హిమోగ్లోబిన్ డి పంజాబ్ వ్యాధి గుర్తింపు..

### జిజిహెచ్ పరీక్షల్లో బయటపడిన అరుదైన వ్యాధి

పల్నాడు,మే28(ప్రజా మంటలు):

పల్నాడు జిల్లాలో అరుదైన వ్యాధి బయటపడింది. సాధారణ రక్త హీనతగా భావించిన వైద్యులకు పరీక్షల అనంతరం అత్యంత్య అరుదైన వ్యాధి బయట పడటంతో ఆశ్చర్యానికి లోనయ్యారు. పంజాబ్ లో మాత్రమే కనిపించే ఈ రక్తహీనత పల్నాడులో బయటపడింది. దీంతో చిన్నారులకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించాలని వైద్యులు సూచిస్తున్నారు. పల్నాడు జిల్లా వెల్దుర్థి మండలం ఉప్పలపాడు శివారు శ్రీరాంపురం తండాలోని ఇద్దరూ చిన్నారులు రక్తహీనత (ఎనిమీయా)తో బాధపడుతున్నారు. సాధారణంగా ఈ వ్యాధితో బాధపడేవారికి రక్త పరీక్షలు చేసి అవసరమైన మందులను వైద్యులు సూచిస్తారు. అయితే శ్రీరాంపురం తండాలోని పిల్లలిద్దరిలో అరుదైన లక్షణాలు కనిపించాయి. దీంతో అనుమానం వచ్చిన ఫెధాలజీ విభాగం వైద్యులు అధునాతన వైద్య పరీక్షలు చేశారు. ఈ పరీక్షల్లో హీమోగ్లోబిన్ డి పంజాబ్ రక్తహీనత ఉన్నట్లు గుర్తించారు. సాధారణంగా ఈ వ్యాధి పంజాబ్ పరిసర ప్రాంతాల్లో మాత్రమే కనిపిస్తుంటుందని జిజిహెచ్ సూపరింటిండెంట్ కిరణ్ చెప్పారు. పల్నాడు జిల్లా రోగుల్లో హీమోగ్లోబిన్ డి తో పాటు సికిల్ హీమోగ్లోబిన్ కూడా కనిపించిందని ఈ రెండు వేరియంట్లు ఒకేసారి కనిపించడం అరుదుగా జరగుతుందన్నారు. వీటికి జిజిహెచ్ లో చికిత్స విధానం కూడా అందుబాటులో లేదన్నారు. బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్, స్టెమ్ సెల్ థెరపీ వంటి విధానాలతోనే చికిత్స చేయవచ్చారు. అత్యంత అరుదుగా కనిపించే వ్యాధి పల్నాడు ప్రాంతంలో బయటపడిందని అక్కడ ఉన్న చిన్నారులకీ వైద్య పరీక్షలు చేయాల్సిన అవసరం ఉందని పెథాలజీ వైద్యురాలు అపర్ణ తెలిపారు. రక్తహీనత ఉన్న రోగుల్లో హీమోగ్లోబిన్ ఐదు శాతం కంటే తగ్గిపోయి వివిధ సమస్యలు ఎదుర్కొంటారన్నారు.

# రూ.90,000.. సోనీ స్పీకర్



భారత్‌లో సోనీ కొత్త ఆడియో డివైజ్‌లను విడుదల చేసింది. యూఎల్‌టీ పవర్ సౌండ్ పేరిట వైర్‌లెస్ స్పీకర్లు, నాయిస్ క్యాన్సిలింగ్ హెడ్‌ఫోన్లను తీసుకొచ్చింది.వీటిలో యూఎల్‌టీ టవర్ 10 పార్టీ స్పీకర్, యూఎల్‌టీ ఫీల్డ్ 7, యూఎల్‌టీ ఫీల్డ్ 1 పోర్టబుల్ వైర్‌లెస్ స్పీకర్లు, యూఎల్‌టీ వేర్ వైర్‌లెస్ నాయిస్ క్యాన్సిలింగ్ హెడ్‌ఫోన్లు ఉన్నాయి. మ్యూజిక్ ప్రియులకు సరికొత్త అనుభూతిని పంచేలా పలు సౌండ్ మోడ్‌లు, యూఎల్‌టీ బటన్ ఉండడం వీటి ప్రత్యేకత.

సోనీ యూఎల్‌టీ టవర్ 10

పెద్ద పెద్ద పార్టీల్లో వాడుకునేందుకు అనువుగా యూఎల్‌టీ టవర్ 10 స్పీకర్లను డిజైన్ చేశారు. దీంట్లో యూఎల్‌టీ బటన్, వైర్‌లెస్ మైక్ ఉంటాయి. ప్యానెల్‌పై ఎకో సహా కీలక కంట్రోల్స్‌ను పొందుపర్చారు. బ్లూటూత్ 5.2 కనెక్టివిటీతో పాటు ఎస్‌బీసీ, ఏఏసీ, ఎల్‌డీఏసీ కోడెక్స్‌లను సపోర్ట్ చేస్తాయి. దీని ఫ్రీక్వెన్సీ రేంజ్ 20 నుంచి 20,000 'పార్టీ కనెక్ట్' ఫీచర్ ద్వారా మ్యూజిక్, లైటింగ్‌కు అనుసంధానమయ్యేలా 100 స్పీకర్ల వరకు దీనికి కనెక్ట్ చేయొచ్చు. దీని ధర రూ.89,990.

సోనీ యూఎల్‌టీ ఫీల్డ్ 7

సోనీ యూఎల్‌టీ ఫీల్డ్ 7 డైనమిక్ లైటింగ్ పోర్ట్‌తో వస్తున్న పోర్టబుల్ పార్టీ స్పీకర్లు. ఇది ఐపీ67 రేటింగ్‌తో వస్తున్న డస్ట్, వాటర్ రెసిస్టెంట్ స్పీకర్లు కావడం విశేషం. వెనక ప్యానల్‌లో ఎకో సహా కీలక కంట్రోల్స్ ఉన్నాయి. టవర్ 10 తరహాలోనే దీంట్లో కూడా 'పార్టీ కనెక్ట్' ఫీచర్ ఉంది. దీని ధర రూ.39,990.

సోనీ యూఎల్‌టీ ఫీల్డ్ 1

12 గంటల బ్యాటరీ లైఫ్ ఇచ్చేలా యూఎల్‌టీ ఫీల్డ్ 1 స్పీకర్‌ను రూపొందించారు. బ్లూటూత్ 5.3 కనెక్టివిటీతో పాటు ఏఏసీ, ఎస్‌బీసీ కోడెక్స్‌ను సపోర్ట్ చేస్తుంది. నలుపు, ఆఫ్ వైట్, ఫ్రాస్ట్ గ్రే, ఆరెంజ్ రంగుల్లో అందుబాటులో ఉంది. దీని ధర రూ.10,990.

సోనీ యూఎల్‌టీ వేర్ వైర్‌లెస్ హెడ్‌ఫోన్లు

బేస్‌ను ఇష్టపడేవారి కోసం సోనీ యూఎల్‌టీ వేర్ వైర్‌లెస్ హెడ్‌ఫోన్లను డిజైన్ చేశారు. దీంట్లో పర్సనలైజ్డ్ ఈక్యూలు, 360 డిగ్రీల రియాలిటీ ఆడియో, యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్ ఉన్నాయి. వేర్ డిటెక్షన్, మోల్డబుల్ క్యూషన్స్, మల్టీపాయింట్ కనెక్టివిటీ వంటి ప్రత్యేకతలు ఉన్నాయి. దీని ధర రూ.16,990.

ఎంపిక చేసిన క్రెడిట్ కార్డుల ద్వారా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో కొనుగోలు చేసేవారికి యూఎల్‌టీ టవర్ 10పై రూ.6,000, యూఎల్‌టీ ఫీల్డ్ 7పై రూ.3,000 వరకు క్యాష్‌బ్యాక్ ఆఫర్ ఉంది. ఈకామర్స్ వెబ్‌సైట్లు సహా సోనీ రిటైల్ స్టోర్లలో ఇవి అందుబాటులో ఉన్నాయి.

# కాంబోడియాలో చిక్కుకున్న తెలుగు యువకులను రక్షించండి

**రాష్ట్రానికి తీసుకొచ్చే ఏర్పాట్లు చేయాలి**
**మానవ అక్రమ రవాణాపై దృష్టి సారించాలి**
**సీఎస్ జవహార్ రెడ్డికి చంద్రబాబు లేఖ**

అమరావతి,మే28(ప్రజా మంటలు):

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్ రెడ్డికి టీడీపీ అధినేత చంద్రబాబు లేఖ రాశారు. రాష్ట్రంలో మానవ అక్రమ రవాణాపై దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంబోడియాలో చిక్కుకున్న తెలుగు యువకులను రాష్ట్రానికి తీసుకొచ్చే ఏర్పాట్లు చేయాలని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రానికి చెందిన వందలాది మంది యువకులు కాంబోడియాలో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్నారని లేఖలో ప్రస్తావించారు. ఉపాధి అవకాశాలు కల్పిస్తామని నకిలీ ఏజన్సీలు యువతను మోసం చేశాయని ధ్వజమెత్తారు. ఈ వ్యవహారం ఎన్ఐఏ విచాణలో బయటపడిందని..బాధిత యువతను రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని రాసుకొచ్చారు.




# 220 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు..రోజంతా ఒడుదొడుకులకు లోనయ్యాయి. రిలయన్స్, ఎయిర్‌టెల్ వంటి ప్రధాన షేర్లలో అమ్మకాలతో సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణకు మదుపర్లు మొగ్గు చూపడమే ఇందుకు కారణం.సెన్సెక్స్ ఉదయం 75,585.40 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 75,083.22 - 75,585.40 మధ్య కదలాడింది. చివరికి 220.05 పాయింట్ల నష్టంతో 75,170.45 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 44.30 పాయింట్ల నష్టంతో 22,888.15 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.18గా ఉంది. సెన్సెక్స్‌లో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, ఎన్టీపీసీ, టాటా మోటార్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఏషియన్ పెయింట్స్, విప్రో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, హిందుస్థాన్ యూనిలీవర్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 83.23 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. ఔన్సు బంగారం ధర 2,344 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# హెల్త్ ఇన్సూరెన్స్‌లోకి ఎల్ఐసీ.. కొనుగోళ్లపై దృష్టి..!

జీవిత బీమాలో అగ్రగామి సంస్థగా వెలుగొందుతున్న ఎల్ఐసీ ఆరోగ్య బీమా రంగంలోకి అడుగుపెట్టాలని చూస్తోంది.

ఇందులో భాగంగా కొనుగోళ్లపై దృష్టి సారించనుంది. ఎల్ఐసీ క్యూ4 ఫలితాల వెల్లడి సందర్భంగా కంపెనీ ఛైర్మన్ సిద్ధార్థ్ మొహంతీ ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని పంచుకున్నారు. పార్లమెంటరీ కమిటీ ప్రతిపాదించిన కాంపోజిట్ లైసెన్స్‌ను అనుసరించి రంగం సిద్ధం చేసుకుంటున్ననట్లు తెలిపారు.

కొత్త ప్రభుత్వంలో కాంపోజిట్ లైసెన్స్ లభించే అవకాశం ఉందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ రంగం పట్ల ఆసక్తిగా ఉన్నట్లు చెప్పారు. అయితే, సాధారణ బీమాలో తమకు పెద్దగా అనుభవం లేదని, అందుకే ఇన్ ఆర్గానిక్‌గా ఎదగాలని భావిస్తున్నామన్నారు. ఇందుకోసం ఈ రంగంలో ఉన్న కంపెనీలను కొనుగోలు చేయాలని యోచిస్తున్నట్లు చెప్పారు.

ప్రస్తుతం జీవిత బీమా కంపెనీలకు హెల్త్ ఇన్సూరెన్స్ ప్రయోజనాలను అందించడానికి వీల్లేదు. అయితే, ఈ ఏడాది ఫిబ్రవరిలో పార్లమెంటరీ కమిటీ కొన్ని కీలక ప్రతిపాదనలు చేసింది. ఇన్సూరెన్స్ ప్రొవైడర్లకు కాంపోజిట్ లైసెన్స్‌ను మంజూరు చేయాలని ప్రభుత్వానికి సూచించింది. దీనివల్ల ఆయా సంస్థలకు ఖర్చులు తగ్గడంతో పాటు ఆయా సంస్థలపై నియంత్రణపరమైన భారాలు తగ్గుతాయని సూచించింది. ఇందుకోసం బీమా చట్టానికి సవరణలు చేయాల్సి ఉంటుంది. అదే జరిగితే బీమా రంగంలోకి ఎల్ఐసీ ఎంట్రీ సుగమం అవుతుంది. ఒకవేళ ఎల్ఐసీఈ ఈ సెక్టార్‌లోకి ప్రవేశిస్తే బీమా కవరేజీ విస్తృతి పెరుగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.



## పరివర్తన



సుబ్బయ్య రత్తమ్మ వృద్ధ దంపతులు. మనవడు వెంకన్నకు ఐదు సంవత్సరాల వయసు ఉన్నప్పుడే కొడుకు కోడలు ప్రమాదవశాత్తు మరణించడంతో మనవడు వెంకన్నకు అంతా తామై అల్లారు ముద్దుగా పెంచసాగారు. తమ పెరడులో ఉన్న జామ పళ్ళు పక్క ఊర్లో ఉన్న సంతకు ప్రతి ఆదివారం బుట్టతో తీసుకువెళ్ళి అమ్మేవారు. సంతకు వెళ్లేదారి అడవి మార్గం. ఆదివారం ఉదయమే సంతకు బయలుదేరి, మధ్యాహ్నం సరికి జామ పళ్ళుఅమ్మి , కావలసిన సామాన్లు కొనుక్కొని వచ్చేవారు. మనవడికి మిఠాయి పొట్లం తెచ్చేవారు.

ఆరోజు కూడా ఉదయమే మనవడు వెంకన్నకు జాగ్రత్తలు చెప్పి, జామ పండ్ల బుట్టతో దంపతులిద్దరూ సంతకు బయలుదేరారు. తగు సమయానికి సంతకు చేరుకున్నారు. ఇంతలో వాతావరణం మారి వర్షం కురవ సాగింది. బాగామసురు పట్టడం వలన సంతకు సరుకులు కొనడానికి ఎవరూ రాలేదు. వృద్ధ దంపతులు తెచ్చిన జామపండ్లు పూర్తిగా అమ్మకం కాలేదు. మధ్యాహ్నం కావచ్చినా వర్షం తగ్గుముఖం పట్టలేదు. సమయము అయిపోతున్నదని వృద్ధ దంపతులు బాధపడ్డారు. వర్షం తగ్గేసరికి సాయంకాలం అయ్యింది. జామ పండ్లు కూడా అమ్మకం కాకపోవడంతో , నిరాశగా మనవడిని తలుచుకుంటూ తమ గ్రామానికి బయలుదేరారు.

అప్పటికే అక్కడ ఉన్న కొంతమంది "ఈ సమయంలో అడవి దారి లో మీ గ్రామం వెళ్ళుట సరికాదు. ఎందుకంటే గజదొంగలు మాటు వేసి ఉంటారు. వారితో ప్రమాదం, ఈ రాత్రికి ఇక్కడే ఎక్కడో తలదాచుకొని మీ ఊరికి ఉదయమే వెళ్ళండి"అని వృద్ధ దంపతులకు చెప్పారు. కానీ వృద్ధ దంపతులు తమ మనవడు వెంకన్న ఇంటి దగ్గర తమకోసం ఎదురు చూస్తుంటాడని, సమయం ఎక్కువైనా ఎలాగైనా ఇంటికి చేరాలని జామ పండ్ల బుట్టతో తిరిగి తమ ఇంటికి బయలుదేరారు.

వెన్నెల రాత్రి కావడంతో దారి చక్కగా కనబడుతున్నది. సగం దూరం వచ్చేటప్పటికి, చెట్ల మాటున దాక్కొని ఉన్న దొంగలు నలుగురు బయటకు వచ్చారు. సుబ్బయ్య రత్తమ్మలను అటకాయించారు. వృద్ధ దంపతులు భయం తో వనికిపోయారు. అందులో ఒక దొంగ"మీ దగ్గర ఉన్న సొమ్ములు మాకు అప్పగించి వెళ్ళండి, లేదంటే మీకు ప్రాణాపాయము"అని బెదిరించాడు.

అప్పుడు సుబ్బయ్య కాస్త ధైర్యం తెచ్చుకొని "మా దగ్గర సొమ్ములు ఏమీ లేవు, ఈరోజు సంతలో వర్షం కారణంగా సరిగా అమ్మకాలు జరగలేదు. ఇదిగో కావాలంటే ఈ జామ పండ్లను తీసుకొని మమ్మల్ని విడిచిపెట్టండి, ఎందుకంటే మాకోసం మా మనవడు ఎదురు చూస్తూ ఉంటాడు"అని అన్నాడు.

జామ పండ్లు మాట వినగానే ఆకలితో ఉన్న నలుగురుదొంగలు ఆత్రంగా బుట్టలోని జామ పండ్లు చక్కగా తిన్నారు. అందులో ఒక దొంగ "మీరు సంతలో అమ్మకాలు జరగలేదని అన్నారు, జామ పండ్లు చాలా బాగున్నాయి. ఈరోజు మా ఆకలి జామ పండ్లతో తీరింది. మా ఆకలి తీర్చిన మీకు మేము కొంత సొమ్ము ఇస్తాము. తీసుకొని వెళ్ళండి"అని అన్నాడు.

వారి మాటలకు రత్తమ్మ కలగజేసుకుని "మీరు ఇతరుల సొత్తును దొంగతనం చేస్తూ బ్రతుకుతున్నారు. ఆ దొంగ సొత్తు మాకు వద్దు. మా దగ్గర సొమ్ములు లేకపోతే ఆకలి తోనైనా బ్రతుకుతాము గాని, ఈ దొంగ సొత్తు మాకు వద్దు"అని ఖరాఖండిగా చెప్పింది. దొంగల నాయకుడికి కోపం వచ్చింది."ఇది దొంగసొత్తు అని దానిపై రాసిఉందా? ఏదో వృద్ధులని, మా ఆకలి తీర్చారని కనికరం చూపి, సొమ్ములిస్తుంటే, మాకే నీతులు చెబుతారా?"అని కసిరాడు.

అప్పుడు సుబ్బయ్య కలగజేసుకుని"దొంగతనం చాలా తప్పు. ఎందుకంటే ఇతరులు తమ శ్రమతో అర్జించిన సొత్తును, ఎటువంటి కష్టము లేకుండా, ఇలా అమాయకులను దారిలో అటకాయించి మీరు దోచుకుంటున్నారు. మాకు తెలిసి తెలిసి ఈ సొత్తు తీసుకోవడం సరికాదు. ప్రాణమైన కోల్పోతాము గాని దొంగ సొత్తుమాత్రం మాకు వద్దు. ముసలి వాళ్ళమైన మాలో సత్తువ ఉన్నంతవరకు న్యాయబద్ధంగా జీవిస్తా ము."అని అన్నాడు. వృద్ధ దంపతుల్లో ఉన్న ఆత్మవిశ్వాసం చూసి దొంగల నాయకుడు ఆశ్చర్యపోయాడు. దొంగల నాయకుడు మిగతా దొంగలతో

"వృద్ధులైనప్పటికీ ముసలితనాన్ని లెక్కచేయకుండా న్యాయ బద్దంగా జీవిస్తూ తమ మనవడు ని పోషించుకుంటున్నారు.మనం శారీరిక బలం కలిగి ఉండి కూడా, అడ్డదారుల్లో దొంగతనం చేస్తూ బ్రతుకుతున్నాము. వృద్ధ దంపతులను చూసి మనం చాలా నేర్చుకోవాలి. ఇకపై మనము దొంగతనాలు వీడి చక్కగా శారీరిక శ్రమ చేస్తూ న్యాయబద్దంగా జీవిద్దాం"అని అన్నాడు.

మిగిలిన దొంగలు కూడా తమ నాయకుడు మాటను , వృద్ధ దంపతుల యొక్క ఆత్మ విశ్వాసం ను గౌరవించి, వృద్ధ దంపతుల సాక్షిగా"ఇకపై మేము దొంగతనాలు చేయము. న్యాయబద్ధంగా జీవిస్తామని"ప్రమాణం చేశారు.

వృద్ధ దంపతులు దొంగల్లో కలిగిన పరివర్తన చూసి వారిని ఆశీర్వదించి, తమ గ్రామానికి చేరుకున్నారు.

**మొర్రి గోపి**
**కవిటి, శ్రీకాకుళం జిల్లా**
**8897882202**

## అధికారి హత్యకేసులో దేరాబాబాకు ఊరట


**నిర్దోషిగా ప్రకటించిన హర్యానా కోర్టు**

**చంఢగీఢ్,మే28:** గుర్మీత్ రాం రహీం సింగ్ (డేరా బాబా)కు భారీ ఊరట లభించింది. ఓ మాజీ అధికారి హత్య కేసులో దేరాబాబాను నిర్దోషిగా హర్యానా కోర్టు మంగళవారం ప్రకటించింది. హర్యానాలోని సిర్సాలో ఉన్న దేరా సచ్చా సౌదా ఆశ్రమం మాజీ అధికారి రంజిత్ సింగ్ జులై 10, 2002న హత్యకు గురయ్యారు. ఈ హత్య కేసులో దేరా బాబాతోపాటు, మరో నలుగురిపై తానేసర్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. 2003లో ఈ హత్యకేసును విచారణ దర్యాప్తు చేయాలని చండీగఢ్ హైకోర్టు సిబిఐను ఆదేశించింది. విచారణ అనంతరం దేరాబాబాతోపాటు జస్బీర్ సింగ్, సబ్దిల్‌సింగ్, క్రిషన్‌లాల్, అవతార్‌సింగ్‌లకు సిబిఐ ప్రత్యేకకోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఈ శిక్షను దేరాబాబా హైకోర్టులో సవాల్ చేశారు.

# తెలుగు సాహిత్యానికి ఇంద్రగంటి ఎనలేని సేవలు

## మే 29...ఇంద్రగంటి శ్రీకాంత శర్మ జయంతి

తెలుగు సాహితీ ప్రపంచంలో సుపరిచితులైన సాహితీవేత్త ఇంద్రగంటి శ్రీకాంతశర్మ. ఆయన స్పృశించని సాహితీ ప్రక్రియ దాదాపు లేదనే చెప్పాలి. పండిత వంశంలో జన్మించి, సాహితీ వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని, సినిమా పాటలు రాసిన కవిగా, పండితునిగా, కథా రచయితగా, పత్రికా సంపాదకునిగా, ఇంద్రగంటి శ్రీకాంతశర్మ ప్రత్యేక గుర్తింపు పొందారు.తూర్పు గోదావరి జిల్లా, రామచంద్ర పురంలో శ్రీకాంత శర్మ మే 29 1944 న జన్మించారు. ఆయన తండ్రి ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి గొప్ప కవి. తెలుగు పొట్టి కథలకు "కథానిక" అనే అద్భుతమైన పేరు సూచించి, ఆ సాహితీ ప్రక్రియకు ఒక సమున్నత స్థానాన్ని కల్పించిన హనుమచ్ఛాస్త్రి గొప్ప కవి కావడం మూలాన, చిన్ననాటి నుండే సాహిత్య వాతావరణం లో పెరిగిన శ్రీకాంత శర్మ, విద్యార్థి దశలోనే రచనా వ్యాసంగం చేపట్టారు. తెలుగులో ఎం. ఏ. పట్టభద్రులై, తర్వాత అభ్యుదయ కవిగా శర్మ పేరొందారు.అనేక? లలిత గేయాలు కవితలు, సాహిత్య వ్యాసాలతో పాటు రేడియో నాటికలు, నాటకాలు, డాక్యుమెంటరీలు, సంగీత రూపకాలను రచించారు. జన్మనిచ్చిన పితృ దేవుల వారసత్వాన్ని నిలబెట్టడంతో పాటు, అర్థవంతమైన రచనలెన్నో చేసి, సాహితీ ప్రియుల హృదయాలలో చెరగని ముద్ర వేశారు శ్రీకాంత శర్మ. అపురూపమైన భావావేశం సొంతం చేసుకొని, ఆవేశాన్నైనా, ఆవేదననైనా అక్షరాల్లో లయబద్ధంగా అమర్చ గలగడం, పాఠకుల మనసులతో పాటు, మెదళ్ళనీ రచనల ద్వారా కదిలించ గలగడం శ్రీకాంత శర్మ ప్రత్యేకతలు. పలు తెలుగు సినిమాల్లో ఆయన పాటలు రాశారు. 'కృష్ణావతారం', 'నెలవంక', 'రావుగోపాల రావు', 'రెండుజెళ్ల సీత', 'పుత్తడి బొమ్మ', 'చైతన్య రథం' వంటి చిత్రాల్లో శ్రీకాంత శర్మ పాటలు రాశారు. తన కుమారుడు ఇంద్రగంటి మోహనకృష్ణ తెరకెక్కించిన 'సమ్మోహనం' సినిమాలోనూ ఆయన పాటను రాశారు. ఆంధ్రజ్యోతి వారపత్రికలో ఉప సంపాదకులుగా ఉద్యోగ జీవితం మొదలు పెట్టినా, కొంతకాలం సినిమా రంగంలో పని చేసినా, ఆలిండియా రేడియోలో అడుగు పెట్టాకనే శ్రీకాంతశర్మ సృజనాత్మకత పూర్తిగా రెక్కలు విప్పుకుంది. ఆయన రచించిన ఎన్నో సంగీత రూపకాలు జాతీయ స్థాయిలో బహుమతులు అందు కున్నాయి. ఆయన రచించిన లలిత గీతాలు ఈనాటికీ బహుళ ప్రాచుర్యంలో ఉన్నాయి. తెలుగు నాటక రంగానికీ, తెలుగు సాహిత్య రంగానికీ ఆయన చేసిన కృషి ఎన్నదగినది.1976లో ఆకాశవాణి విజయ వాడ కేంద్రంలో అసిస్టెంట్ ఎడిటర్ గా శర్మ చేరాడు. తెలుగు ప్రసంగాల శాఖకు ప్రముఖ ఆధ్యాత్మిక ప్రాసంగికులు ఉషశ్రీకి సహాయకునిగా సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. శర్మ వివిధ పత్రికలలో గేయాలు, కవితలు, సాహిత్య వ్యాసాలు వ్రాశారు. అనేక రేడియో నాటికలు, నాటకాలు, డాక్యుమెంటరీలు, సంగీత రూపకాలు రచించారు. రేడియో ప్రసంగాలు చేశాడు. 1994లో ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ గా నిజామాబాద్ కేంద్రంలో పని చేశాడు. 1995లో స్వచ్ఛంద పదవీ విరమణ చేసి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక సంపాదకులుగా చేరారు. 1977లో అనుభూతి గీతాలు కవితా సంపుటికి ఫ్రీవర్స్ ఫ్రంట్ పురస్కారం, 1979లో నూతలపాటి సాహితీ పురస్కారం, 1981లో ఆకాశవాణి వార్షిక పోటీలలో అమరామరం డాక్యుమెంటరీకి ప్రథమ బహుమతి, 1981లో ఆకాశవాణి వార్షిక పోటీలలో వర్షానందిని సంగీత రూపకానికి ప్రథమ బహుమతి, 1986లో ఆకాశవాణి వార్షిక పోటీలలో నేనుకాని నేను సృజనాత్మక రూపకానికి ప్రథమ బహుమతి, 1988లో ఆకాశవాణి వార్షిక పోటీలలో మాటా – మౌనం సంగీత రూపకానికి ప్రథమ బహుమతి, 1988లో ఆకాశవాణి వార్షిక పోటీలలో నిశ్శబ్దగమ్యానికి ద్వితీయ బహుమతి, 1990లో ఆకాశవాణి వార్షిక పోటీలలో మెట్లకు ద్వితీయ బహుమతి, తదితరాలు సొంతం చేసుకున్నారు.ఆయన సతీమణి ఇంద్రగంటి జానకీబాల ప్రముఖ రచయిత్రి. నవలా రచయిత్రిగా, రేడియో కళాకారిణిగా, లఘు కథల రచయిత్రిగా, కవయిత్రిగా సుపరిచితులు. కుమార్తె కిరణ్మయి కూడా లఘు చిత్రాలు తీస్తూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చు కున్నారు. కుమారుడు ఇంద్రకంటి మోహన కృష్ణ సినీ దర్శకునిగా మంచి గుర్తింపు పొందారు. దర్శకునిగా ఆయన తొలి చిత్రం 2004లో గ్రహణంకు భారత జాతీయ చలన చిత్ర పురస్కారం, ఉత్తమ నూతన దర్శకులుగా నంది పురస్కారంతో పాటు ఆ సినిమాకు 11 అవార్డులు దక్కడం విశేషం.



2006లో మాయాబజార్, 2008 లో అష్టా చమ్మా, 2011లో గోల్కొండ హైస్కూల్, 2013లో అంతకు ముందు ఆ తర్వాత ( ఉత్తమ కథా రచయిత గా నంది అవార్డు), 2015లో బందిపోటు, 2016లో జెంటిల్ మాన్, 2017 లో అమీతుమీ, 2018లో సమ్మోహనం, 2020లో వి. తదితర చిత్రాలలో తన ప్రతిభను చాటారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

# పదేళ్ల పాలనలో అన్నీ అడ్డదారులే

**- తన అధికారం కోసం ప్రజల ఆకాంక్షలు బలి**

**- ప్రజల ఉద్యమంతో అధికారం..వారినే అణచివేసిన వైనం - కెసిఆర్ అండ్ కో తప్పలకు శిక్షలు పడితేనే ప్రజల్లో విశ్వాసం**

**హైదరాబాద్,మే28:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్ళవుతున్నది. పదేళ్ళ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించిందేమిటి? జరిగిన పరిణామాలేమిటి అన్నది గమనిస్తే..కెసిఆర్‌కు అధికారం కోసం ప్రజలు త్యాగం చేశారు. తన అధికారం కోసం కెసిఆర్ ప్రజలను బలిచేశారని విశ్లేషించుకోవాలి. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సాగిన ఉద్యమాలు, ఉద్యమాల్లో పాల్గొన్న ప్రజలు, వారి ఆశలు గల్లంతయ్యాయి. ఓ కుటుంబం స్వార్థం కోసం ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కారు. తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2వ తేదీన ఏర్పడినప్పటి ఉత్సాహం, సంతోషం అన్ని వర్గాలకు ఎన్నో ఆశలు కల్పించింది. అయితే టిఆర్ఎస్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కరిమింగిన వెలగపండులా మారి ప్రజలను మోసం చేసింది. చేపల పెంపకం, గొర్రెల పెంపకం వంటి పథకాలతో కులాలవారీగా కులవృత్తుల అభివృద్ధి పేరుతో చేసిన మోసం అంతా ఇంతాకాదు. విద్యావంతులకు ఉపాధి కల్పించలేకపోయారు. పదేళ్ళలో విద్యావంతులు, నిరుద్యోగులు ముప్పై లక్షలు పెరిగారు. నూతన ఉద్యోగాల కల్పనతో కనీసం 5 లక్షల మంది విద్యా వంతులకు ఉపాధి కల్పించడం సాధ్యమే అయినా దానిని పక్కన పెట్టి వారిని మోసం చేశారు. ఉద్యోగం దొరికితే పెళ్లి చేసుకుంటామని లక్షలాది మంది పెళ్లిళ్లు వాయిదాలు వేసుకున్నారు. భూమి లేనివారికి మూడు ఎకరాల భూమి కొని ఇస్తామని చెప్పి అలా చెప్పలేదని కెసిఆర్ స్వయంగా బుకాయించారు. మామూలుగా ప్రభుత్వం నడిపినప్పటికీ ఆరు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేయడం జరిగింది. తెలంగాణలోని కోటి కుటుంబాలపై గత పదేళ్ళలో గత ప్రభుత్వం ఆరు లక్షల చొప్పున అప్పు మీద వేసింది. దీనికి కట్టే కిస్తులు, వడ్డీ బిసి, ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు కేటాయించిన బ్జడెట్‌కన్నా ఎక్కువైపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు వినియోగంలోకి రాకుండానే అసలు, వడ్డీలు కట్టవలసి వస్తున్నది. డబుల్ ఇళ్ల పేరుతో దగా చేశారు. తమ సమస్యలను చెప్పుకోవడానికి ఎవరిని కలవాలో తెలియని అగమ్యగోచర పరిస్థితి గత ప్రభుత్వంలో కొనసాగింది. మంత్రులకు, ఎంఎల్‌ఎలకు అధికారాలు ఇవ్వలేదు. ముఖ్యమంత్రి ఎవ్వరికీ అందుబాటులో లేకుండా పోయారు. అలా పరిపాలన కుంటుపడింది. సెక్రటేరియేట్‌కు రాని ముఖ్యమంత్రిగా కెసిఆర్ భారత దేశంలోనే పేరు తెచ్చుకున్నారు. అన్నింటికి మించి అధికారం కోసం అడ్డదారులు తొక్కారు. ఫోన్ ట్యాపింగ్‌తో వ్యవస్తను దెబ్బతీసారు. అయినా బుద్ధి కలగడం లేదు. తప్పులను ఒప్పుకోవడం లేదు. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజురోజుకో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అప్రూవర్ గా మారిన మాజీ డీసీపీ రాధాకిషన్ రావు వాంగ్మూలంలో సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీకి ఇబ్బందిగా మారిన వ్యక్తుల ఫోన్ల పై నిఘా పెట్టినట్లు ఈ కేసులో నిందితుడిగా ఉన్న రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో ఒప్పుకున్నట్లు అధికారులు ప్రకటించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మీడియా యజమానులకు కూడా వదల్లేదని తెలిపారు. కీలక ఛానళ్ల యజమానుల ఫోన్లు సైతం ట్యాప్ చేసినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని ట్రోలింగ్ చేసిన వారిని టా÷–గ్గ÷ట్ చేసినట్లు ఇదివరకే ప్రణీత్ రావు తెలిపాడు. ఇప్పటి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేతో వివాదాలున్న శంబీపూర్ రాజుపై, కడియం శ్రీహరితో ఉన్న రాజయ్య విభేదాలపై నిఘా పెట్టామని తెలిపాడు. తాండూరు ఎమ్మెల్యేతో పట్నం మహేందర్‌రెడ్డి దంపతులకు ఉన్న విభేదాలపైనా ఓ కన్నేసి ఉంచినట్లు రాధాకిషన్ రావు వెల్లడించారు. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులపైనా నిఘా పెట్టామన్నారు. అప్పటి బీఎస్పీ నేత ప్రవీణ్‌కుమార్, తీగల కృష్ణారెడ్డి, తీన్మార్ మల్లన్న ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు ఒప్పుకున్నారు.వారితో పాటు కాంగ్రెస్ నేత జానారెడ్డి కుమారుడు రఘువీర్‌రెడ్డి, సరిత తిరుపతయ్యపై నిఘా పెట్టామన్నారు. జువ్వాడి నర్సింగరావు, వంశీకృష్ణ, కవ్వంపల్లి సత్యనారాయణతోపాటు ఈటల రాజేందర్, బండి సంజయ్, ఎంపీ అరవింద్ ఫాలోవర్ల ఫోన్లపై నిఘా పెట్టినట్లు రాధాకిషన్ పేర్కొన్నాడు. కొందరు మీడియా యజమానుల వాట్సప్, స్నాప్‌చాట్‌లో మాట్లాడిన వారి వివరాలు సేకరించినట్లు తెలిపారు. ఇంటర్నెట్ ప్రొటోకాల్ డేటా రికార్డులను ప్రణీత్‌రావు విశ్లేషించారని రాధాకిషన్‌రావు అంగీకరించారు.కవితను లిక్కర్ కేసు నుంచి తప్పించేందుకు ప్రయత్నాలు అంతే కాకుండా బీఎల్ సంతోష్ ని అరెస్ట్ కనుక చేస్తే తన కూతురు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను లిక్కర్ కేసు నుంచి తప్పించవచ్చు అని అప్పటి సీఎం కేసీఆర్ భావించారని రాధాకిషన్ రావు వాంగ్మూలంలో పేర్కొన్నారు. దశాబ్ద కాలంలో కెసిఆర్ సాధించిన విజయాలు ఇవే. ఆయన



అధికార దాహానాకి ప్రజలు, నేతలు బలయ్యారు. తెలంగాణ ఆగమయ్యింది. అప్పులకుప్పగా మారింది. దీనికి ఆయన మూల్యం చెల్లించుకోవాల్సిందే. చేసని పత్పులపై శిక్షలు పడేలా ప్రభుత్వం చర్యలు ఉంటేనే కాంగ్రెస్‌ను కూడా ప్రజలు నమ్ముతారు.


# ఎన్నికల ప్రక్రియను సంస్కరించాల్సిందే !

సుదీర్ఘంగా సాగుతున్న ఎన్నికల ప్రక్రియ..అదేపనిగా పలురకాల ఎన్నికలు..వేలాదికోట్ల రూపాయాల దుర్వినియోగం ప్రస్తుతం చూస్తున్నాం. ఇంతగా దేశమంతా ఎన్నికల కోసమే కసరత్తు జరిగితే అభివృద్ధి ఎలా జరుగుతుంది. ఇలా చూస్తూపోతే..ఎన్నికలు జరుపుకుంటూ పోతే ఇంకేన్నళ్లయినా నవభారతం ఎక్కడ సాధ్యం అవుతుంది. ఎక్కడ నిరుద్యోగం పోతుంది. ఎక్కడ ఆకటి చావులు పోతాయి. ఎక్కడ అభివృద్ధి సాగుతుంది. ఇది ప్రజలు ఆలోచించాలి. రాజకీయ నాయకులు వారి అసవరాల కోసం ఎన్నికల జమానాల ను సృష్టిస్తున్నారు. వారి స్వార్థం కోసం వరుస ఎన్నికలు కోరుకుంటున్నారు. ఈ తతంగం ఇక ఆగిపోతే తప్ప దేశానికి మరోమార్గం లేదు. అందుకు జమిలి ఎన్నికల నిర్వహణ తొలి అడుగుగా భావించాలి. ఎందుకంటే అదేపనిగా ఎన్నికలు జరగడం సరికాదు. తెలంగాణనే తీసుకుంటే నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఇప్పుడు మేలో అంటే ఆరునెలల వ్యవధిలో పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. వారం రోజుల వ్యవధిలో ఓ ఎమ్మెల్సీ ఎన్నికకు ఉప ఎన్నిక జరిగింది. అలాగే అంతకుముందే పాలమూరులో మరో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరిగింది. అలా కాకుండా ఒకే దఫాలో ఎన్నికలు జరిగితే గందరగోళం ఉండేది కాదు. ప్రభుత్వాలు కూడా తమ పనులను సజావుగా చేసుకునే వీలు కలుగుతుంది. ఎన్నికల కోడ్‌తో కేబినేట్ భేటీ కూడా నిర్వహించుకోలేని దౌర్భాగ్యం చూశాం. మొన్నటి సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ మార్చి 16న మొదలైంది. ఎన్నికల కమిషన్ 18వ లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ 70 రోజుల కిందట ప్రకటించగా శనివారం ఆరో దశ పోలింగ్ ముగిసింది. చివరి ఏడో దశ పోలింగ్ జూన్ 1న ముగిస్తే రెండు రోజుల తర్వాత 4వ తేదీ ఉదయం ఓట్ల లెక్కింపు మొదలై దాదాపు అదే రోజు ఫలితాలన్నీ వెలువడతాయి. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్ జూన్ 4 వరకూ కొనసాగుతుంది. అంటే అప్పటి వరకు ప్రభుత్వాలు స్వేచ్ఛగా పనిచేయడానికి, నిర్ణయాలు తీసుకోవడానికి లేదు. దేశంలో 142 కోట్లకు పైగా జనాభా ఉంటే, 97 కోట్ల మందికి పైగా ఓటర్లున్నారు. అయితే సాధారణ ఎన్నికల పక్రియ రెండున్నర నెలలకు పైగా సాగడం భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం గట్టిదని ప్రచారం చేసుకునేందుకు మాత్రమే పనికి వస్తుంది. మండు వేసవిలో జనం ఓట్లు వేయడం అవసరమా అన్నది కూడా ఆలోచన చేయాలి. అలాగే ఇంత సుదీర్ఘకాలం పాటు ఎన్నికల ప్రక్రియ సాగడం వల్ల కొత్త కార్యక్రమాలు ప్రకటించకుండా, ప్రారంభించకుండా ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారడం అవసరమా అన్నది కూడా ఆలోచన చేయాలి. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేర్కొన్న భారత్‌లో ఇంత సుదీర్ఘ ప్రక్రియ అవసరమా అన్నది ఆలోచన చేయాలి. ఎన్నికల బందోబస్తుకు వెళ్లే సాయుధ బలగాల తరలింపు, సిబ్బందిని తరలించడం వంటి పనుల కోసం ఏడు దశలకు పైగా పోలింగ్‌తో ఇంతటి సుదీర్ఘ పక్రియను అమలు చేయక తప్పడం లేదని కేంద్ర ఎన్నికల సంఘం చెబుతోంది. డిజిటల్ యుగంలో కూడా దాదాపు 80 రోజులకు పైగా సాగే ఈ ఎన్నికలతంతు కారణంగా అనేక సమస్యలు వచ్చి పడుతున్నాయి. ఇంతటితో ఇది ఆగిపోవడం లేదు. మళ్లీ మళ్లీ అనేకానేక ఎన్నికలు వస్తూనే ఉంటాయి. అమెరికా రాజ్యాంగం ప్రకారం ప్రతి లీప్ సంవత్సరం నవంబర్ మాసంలో మొదటి సోమవారం తర్వాత వచ్చే మంగళవారం రోజున అక్కడి అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా సజావుగా ఈ ప్రక్రియ పద్ధతి ప్రకారం సాగుతోంది. అలాంటి పద్ధతినే మనం అవలంబించాలి. వరుసగా ఎన్నికలను నిరోధించి దేశవ్యాప్తం ప్రతి ఐదేళ్లకు ఓ మారు ఎన్నికలు జరిగేలా ఓ రోజును నిర్ణయించాలి. అందుకు లనుగుణంగా చట్టం చేయాలి. దానిని తూచ తప్పకుండా పాటించచేలా విధాన రూపకల్పన జరగాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలోపటిష్టమైన పద్దతికి, కొన్ని విలువలకు ఇవి అద్దం పడుతున్నాయి. ఎన్నికల ప్రజాస్వామ్యంలో అత్యంత కీలక దశ అయిన ఓట్ల లెక్కింపు పోలింగ్ రోజున ఆ పక్రియ ముగిసిన వెంటనే అమెరికాలో మొదలవుతుంది. అమెరికాలోనే కాదు, అనేక ఐరోపా, ఆసియా దేశాల్లో కూడా ఇదే పద్ధతిని పార్లమెంటు, అధ్యక్ష ఎన్నికల్లో పాటిస్తున్నారు. మనకేమో మొదటి దశ పోలింగ్ ముగిసిన 45 రోజులకు ఫలితాలు వెలువడతాయి. ఇదంతా ఎందుకంటే మనమంతా కేవలం ఎన్నికలకే పరిమితం కారాదని గుర్తించాలి. ఇదంతా కేవలం రాజకీయ పార్టీలు వారికి అనుగుణంగా మార్చుకున్న ప్రక్రియగా గుర్తించాలి. ఇలాంటి ప్రక్రి వల్ల కలుగుతున్న నష్టాలను చర్చించాలి.ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మున్ముందు స్థానిక ఎన్నికలు జరుగబోతున్నాయి. ఇలా వరుస ఎన్నికలతో ఖజానాపై భారం పడనుంది. ఇదంతా ప్రజలు కట్టిన డబ్బుల నుంచే వసూలు చేస్తారని తెలుసు. అలాగే రెండుచోట్లా పోటీచేయడం..ఓ చోట రాజీనామా చేయడం అవసరమా అన్నది కూడా ఆలోచన చేయాలి. ఎమ్మెల్సీగా గెలిచిన వారు ఎమ్మెల్యేకో, ఎంపికో పోటీ చేయడం, ఉన్న పదవికి రాజీనామా చేయడం, అక్కడ మళ్లీ ఎన్నిక నిర్వహించడం, దానికి మళ్లీ డబ్బులు తగలెయ్యడం కూడా అవసరమా అన్నది కూడా చర్చించాలి. కెసిఆర్ మరోమారు అధికారం నిలుపుకోవడానికి ఆరు నెలల ముందే అసెంబ్లీని రద్దు చేశారు. దీంతో అసెంబ్లీకి, పార్లమెంట్‌కు వేర్వేరుగా ఎన్నికలు జరపాల్సి వచ్చింది.

# జీవవైవిద్యాన్ని కాపాడకపోతే మానవ మనుగడకే ప్రమాదం

**- ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వరరావు - ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్**

**జగిత్యాల మే 28 (ప్రజామంటలు):**
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాల వృక్ష శాస్త్ర విభాగం, ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వృక్ష శాస్త్ర విభాగం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లక్షెట్టిపేట్ విద్యా విభాగము మరియు వృక్ష శాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఆన్లైన్ సెమినార్ లో ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వరరావు కీలక ఉపన్యాసం చేస్తూ జీవవైవిద్యాన్ని కాపాడి మానవ మనుగడను కొనసాగించే విధంగా నడుచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి చీఫ్ పాటర్న్ గా వివరించిన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గ్రీన్ ఆడిట్లో అత్యున్నతమైన గ్రేడ్ సాధించిందని దాంతో పాటుగా జీవవైద్యాన్ని సంరక్షించడంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు అదేవిధంగా సమాజంలో జీవ వైద్యం పట్ల చైతన్యాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు. ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అరిగెల అశోక్ మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎస్ కె ఎన్ ఆర్ లు లక్ష వరకు మొక్కలు నాటి రాష్ట్రస్థాయిలో అత్యున్నతమైన హరితహారం లో అవార్డు పొందిందని జీవవైద్యం పట్ల అందరు అవగాహన కలిగి ఉండి సుస్థిరమైన జీవ వైద్యానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ లక్షెట్టిపేట్ జై కిషన్ ఓజా మాట్లాడుతూ పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ అత్యంత ఆవశ్యమని దీనికోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్గా డాక్టర్ పడాల తిరుపతి, కోఆర్డినేటర్ గ్రేట్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ మరియు వృక్ష శాస్త్ర విభాగము ప్రభుత్వ




మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాల, ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్ రౌతు రాధాకృష్ణ వృక్ష శాస్త్ర భాగాధిపతి ఎస్ కే నా ప్రభుత్వం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జగిత్యాల, కార్యక్రమానికి కోపాటనుగా డాక్టర్ జి చంద్రయ్య వృక్ష శాస్త్ర విభాగఅధిపతి ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల జగిత్యాల వారు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ డి. సునీత, , ఆంగ్ల విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఈ జోష్న, డాక్టర్ కే. సంధ్యారాణి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ వివిధ విశ్వవిద్యాలయ ఆచార్యులు, డిగ్రీ అండ్ పీజీ కళాశాల అధ్యాపకులు మరియు వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రెండున్నర గంటల పాటు నిరంతరాయంగా ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వరరావు అద్భుతమైన ప్రసంగాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగింది.

## పోలీస్ భద్రత పథకం చెక్కు అందజేత



**జగిత్యాల మే 28 (ప్రజామంటలు):**
కోరుట్ల పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ గుండెపోటుతో మృతి చెందిన ఏఎస్ఐ లోకిని రాజేందర్ కుటుంబానికి అదనపు ఎస్పీ వినోద్ కుమార్ మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ భద్రత పథకం కింద మంజూరు కాబడిన చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. రాజేందర్ కుటుంబానికి పోలీస్ శాఖ తరుపున పూర్తి సహకారం అందిస్తూ వారి కుటుంబానికి భరోసా కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బి.- సెక్షన్ సూపరింటెంట్ నయీం, జూనియర్ అసిస్టెంట్ సత్తయ్య పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన నిరుపేద ఆడ బిడ్డ

**అండగా నిలిచిన ప్రొ. జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్**



**మహాదేవపూర్ మే 28 (ప్రజామంటలు):**
మహాదేవపూర్ మండలం ఎన్కపల్లి గ్రామానికి చెందిన జిల్లారపు మల్లిక (తండ్రి: వెంకటస్వామి) కూతురు శ్రీవాణి ఇటీవల ఆటో బోల్తా పడిన ప్రమాదంలో తలకు తీవ్రమైన గాయం కాగా ఒక చెయ్యి కూడా విరగడంతో నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక సహాయం కోసం పేపర్లో యాడ్ ఇవ్వడంగా వెంటనే స్పందించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి 3000 రూపాయల ఆర్థిక సహాయం చేసి బాధ్యత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరతి పోషన్న, బల్ల సంపత్, మస్కరాజు బి,సంతు, హాసీ, వర్షిత్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## రైతులు నకిలీ విత్తనాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన



**ఎల్కతుర్తి మే 28 (ప్రజామంటలు):**
ఎల్కతుర్తి మండలం లోని జగన్నాధపూర్ కోతులనడుమ గ్రామంలో వ్యవసాయ శాఖ ఏఈఓ తిరుపతి మాట్లాడుతూ.... ఫర్టిలైజర్ షాపుల ద్వారా రైతులు విత్తన కొనుగోలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది, దీనిలో భాగంగా ఏఈఓ తిరుపతి మాట్లాడుతూ రైతులు పత్తి ఇతర పంటలకు సంబంధించిన విత్తనాలు కొనేటప్పుడు సీల్డ్ ప్యాకెట్ లో ఉన్న విత్తనాలు మాత్రమే కొనాలి అని, విడిగా లేదా తెల్ల బట్టలు ఉన్న విత్తనాలు కొనకూడదు అని, లైసెన్స్ గల డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనాలని, విత్తనం కొన్నప్పుడు రసీదు తప్పకుండా తీసుకోవాలని, విత్తన ప్యాకెట్ మీద మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ తేదీ మరియు ఎక్స్పైరీ డేట్లను చెక్ చేసుకోవాలని సూచించారు, అదేవిధంగా విత్తన రిసిప్ట విత్తనం యొక్క కవర్ను పంట కాలు పూర్తి అయ్యేవరకు రైతులు భద్రంగా దాచుకోవాలని వివరించారు, బిజీ త్రీ విత్తనాలు లేదా హెచ్.టి. కాటన్ పంట సాగు చేయకూడదని వివరించారు. ఈ కార్యక్రమంలో జగన్నాధపురం, కోతుల నడుమ రైతులు కెవికె రైతు అవగాహన లీడర్స్ రఘురావుల కవిత రైతు సోదరులు పాల్గొన్నారు.



**కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం ఇల్లందకుంట (గ్రామం, మండలం) శ్రీ సీతారామచంద్ర దేవస్థానం అభివృద్ధికి శ్రీరామనవమి కళ్యాణము రోజున రెండు లక్షల రూపాయల (2,00,000) విరాళమును వెలిచాల రాజేందర్ రావు అందించటం జరిగినది.**

## కొండగట్టు అంజన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

మల్యాల / కొండగట్టు మే 28 (ప్రజామంటలు):



జగిత్యాల జిల్లాలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో రానున్న హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులతో కిటకిట లాడింది. వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన భక్తులు సోమవారం రాత్రి నుంచి అంజన్న దర్శనానికి వస్తున్నారు. భారీగా తరలివస్తున్న అంజన్న భక్తులతో ఘాట్ రోడ్డు వాహనాలతో నిండిపోయింది. మంగళవారం ఉదయం 4:30 గంటల నుంచి భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం తెల్లవారుజాము నుంచే క్యూ లైన్లు భక్తులతో కిక్కిరిసి పోయారు. దర్శనానికి 2 గంటలకుపైగానే సమయం పడుతున్నట్లు తెలుస్తోంది.

## శబరిమలై వెళ్లే అయ్యప్ప భక్తులకు ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు శుభవార్త

**రోజుకు 50 వేల మందికి వర్చువల్ బుకింగ్ భీమా పథకం**



**శబరిమలై మే 28 (ప్రజామంటలు):**
అయ్యప్ప స్వామి దర్శనం కోసం ఇక నుంచి రోజుకు 50 వేల మంది భక్తులను వర్చువల్ క్యూ బుకింగ్ విధానం ద్వారా అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. అలాగే భక్తులకు ఇన్సూరెన్స్ అమలు చేయనున్నారు. రోజూ 80 వేలమందిని దర్శనానికి అనుమతించాలని నిర్ణయించినప్పటికీ.. కొన్ని పరిమితుల కారణంగా 50 వేలకే కుదిస్తూ నిర్ణయించింది. వచ్చే మండల, మకరవిళక్కు సీజన్ నుంచి ఈ నిర్ణయం అమలు చేయనున్నారు.మరోవైపు దర్శనం కోసం ఆన్లైన్ బుకింగ్ సదుపాయం గతంలో పది రోజుల ముందు వరకూ మాత్రమే అందుబాటులో ఉండేది. ప్రస్తుతం మూడు నెలల ముందుగానే వర్చువల్ క్యూ బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించారు. అలాగే వర్చువల్ క్యూ ద్వారా దర్శనం చేసుకునే భక్తులకు ఇన్సూరెన్స్ పాలసీ అందించనున్నారు. ఇందుకోసం బుకింగ్ సమయంలోనే వారివద్ద నుంచి రూ.10 రూపాయలు వసూలు చేస్తారు. యాత్ర సమయంలో అనుకోని పరిస్థితులు తలెత్తితే బీమా అందించేందుకు ఈ ఇన్సూరెన్స్ పాలసీని తీసుకువచ్చినట్లు దేవస్థానం బోర్డు అధికారులు తెలిపారు. అలాగే ఇన్సూరెన్స్ కవరేజీని పెంచేందుకు ఇన్సూరెన్స్ కంపెనీలతో చర్చిస్తామని తెలిపారు. దర్శనం కోసం వచ్చే మహిళలు, చిన్నారులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బారికేడ్ల ద్వారా దర్శనానికి పంపనున్నారు. అలాగే మహిళలు, దివ్యాంగుల కోసం అప్పం, అరవణ ప్రసాదం పంపిణీ కేంద్రాల వద్ద ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయనున్నారు. దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్యను లెక్కించేందుకు, ప్రకటనల కోసం అరవణ ప్లాంట్ వద్ద కౌంటింగ్ సెన్సార్ ఏర్పాటు చేయనున్నారు. మరోవైపు అన్నదాన మండపం వద్ద కూపన్ల స్థానంలో పీవోఎస్ మెషీన్ల ద్వారా టోకెన్లు ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే డోలీ సేవల కోసం ప్రీపెయిడ్ రిజిస్ట్రేషన్ అమలు చేయాలని నిర్ణయించారు.

## ముున్నూరు కాపు నూతన అధ్యక్షుడిగా వొడ్నాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి చిట్ల రమణ

**నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**జగిత్యాల మే 28 (ప్రజామంటలు):**
జగిత్యాల జిల్లా మున్నూరుకాపు సంఘం నూతన అధ్యక్షుడిగా వొడ్నాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా చిట్ల రమణ ఎన్నిక కాగా ,మున్నూరు కాపు కులసంఘం సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవగా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసి, అభినందించి శాలువాతో సత్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి ఛైర్మెన్ శీలం ప్రియాంక ప్రవీణ్,కుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంబర్ నగర్ బస్తీ దవఖానను తనిఖీ చేసిన ఎస్పిహెచ్ఓ

సికింద్రాబాద్ మే 28 (ప్రజామంటలు):



సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధ నగర్ డివిజన్ అంబర్ నగర్ బస్తీ దవఖాన ను సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ సక్కు బాయి, స్థానిక కార్పొరేటర్ కంది శైలజ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందిని అడిగి దవఖాన సమస్యలు, పేషంట్ల విజిట్ కు సంబంధించిన పలు అంశాలను తెలుసుకున్నారు. బస్తీలు, కాలనీ ల్లోని ప్రజల ఆరోగ్య సమస్యల ను తీర్చడానికి ప్రభుత్వం బస్తీ దవఖానాలను ఏర్పాటు చేసిందన్నారు. వీటిని ప్రజలు వినియోగించు కోవాలని కోరారు.

## లోక్ సభ ఎన్నికల లెక్కింపు సజావుగా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు లెక్కించాలి

**జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల మే 28 (ప్రజామంటలు):**
లోకసభ ఎన్నికల లెక్కింపు సజావుగా, ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు లెక్కించాలనీ జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. మంగళవారం రోజున కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కౌంటింగ్ సూపర్ వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ లకు శిక్షణ శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లోకసభ ఎన్నికలను ఎన్నికల నిబంధనల మేరకు చేపట్టాలని అన్నారు. కౌంటింగ్ కు కేటాయించబడిన సిబ్బంది సమయానికి హాజరుకావాలని అన్నారు. ఎలాంటి తప్పులకు తావివ్వకుండా సమయ స్ఫూర్తి తో విధులు నిర్వహించాలని అన్నారు.







ఓట్ల లెక్కింపు కు కేతాయించబడిన సిబ్బంది చివరి వరకు వారు ఎలాంటి లెక్కింపు చేపట్టాలో చివరి ర్యాండమైజేశన్ తరువాత తెలుస్తుందని తెలిపారు. కౌంటింగ్ కు కేటాయించబడిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్, కంట్రోల్ యూనిట్, వి.వి. ప్యాట్ ల లెక్కింపులు కేటాయించవచ్చని తెలిపారు. లెక్కింపు సమయంలో జాగ్రత్తగా ఎలాంటి తప్పులు లేకుండా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాలను ఉదయం నుండి మాస్టర్ శిక్షకులు పడాల తిరుపతి వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ పి. రాంబాబు, జగిత్యాల, మెట్ పల్లి ఆర్డీఓ లు పి. మధుసూదన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్ని అమ్ముతున్న ముఠా అరెస్ట్

హైదరాబాద్ మే 28 (ప్రజామంటలు):



హైదరాబాద్ నగర శివారులో అక్రమ శిశువుల అమ్మకాల గుట్టు రట్టు కాగా మేడిపల్లి లో పిల్లల్ని అమ్ముతున్న ముఠా అరెస్ట్ చేసి 16 మంది చిన్నారులను రక్షించిన రాచకొండ పోలీసులు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా పిల్లల్ని తీసుకొచ్చి ఈ ముఠా అమ్ముతున్నట్లు గుర్తించారు. కాగా ఈ కేసు లో ఫిర్జాదిగూడలో ఆర్.ఎం.పి. శోభారాణ తో సహా 11 మంది ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. మూడు నెలల పసికందు నుంచి ఏడాది పిల్లల వరకు విక్రయాలు కొనసాగుతున్నాయి.

## భారీ అగ్ని ప్రమాదం ... దగ్ధమైన ఈత వనం

**బుగ్గారం మే 28 (ప్రజామంటలు):**



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోనీ సిరికొండ, మద్దునూరు గ్రామాల శివారులో మంగళ వారం భారీ అగ్ని ప్రమాదం జరిగి ఈత వనం దగ్ధం అయ్యింది.ఈ రెండు గ్రామాలకు చెందిన గీత కార్మికులకు ఉపాధి అందించే ఈతవనంలో మంగళవారం గుర్తుతెలియని వ్యక్తుల వల్ల భారీ అగ్నిప్రమాదం సంభవించిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. దాదాపు 300 పైచిలుకు ఈతవనం కాలిపోయి గీత కార్మికులకు భారీ నష్టాన్ని కలిగించిందని గీత కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన జరగడం వల్ల మద్దునూరు, సిరికొండ గ్రామాలకు చెందిన దాదాపు 100 మంది గీతా కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. వేసవి కాలం కావడంతో గుర్తుతెలియని వ్యక్తులు పొలాల లో చెత్త చెదారం కాల్చడం వల్ల ఈ ప్రమా దం జరిగిందని తెలుస్తోంది. ఈ అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే సంఘటన స్థలాన్ని పరిశీలించిన బుగ్గారం మండలం గౌడ సంఘం అధ్యక్షుడు మూల శ్రీనివాస్ గౌడ్ బాధిత కార్మికులను పరామర్శించారు. అదేవిధంగా బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వారికి తగిన ఉపాధి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు సంఘటన ప్రదేశాన్ని పరిశీలించి దోషులపై చర్యలు తీసుకోవాలని మూల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

## ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ

రాయికల్ మే 28 (ప్రజామంటలు): రాయికల్ శివారులో ఈ నెల 20 న కాయితి గంగాధర్ అను వ్యక్తి భూమిని కౌలు కి తీసుకొని దారిలో మట్టి పోస్తుండగా, అడ్డువచ్చి కులం పేరుతో వసంత్ రెడ్డి మరియు అతని కుటుంబ సభ్యులు కులం పేరుతో తిట్టగా కేసు నమోదు కాగా, 2023 సంవత్సరం లో రామాజిపేట గ్రామానికి చెందిన పాలెపు




బాలరాజు అను వ్యక్తి ఊరి సమస్యల మీద మాట్లాడుతుండగా మోహన్, మల్లా రెడ్డి, రాము మరియు విజయ్ అను వ్యక్తులు కులం పేరుతో దూషించి బెదిరించినారని కోర్టు ద్వారా దరఖాస్తు పంపగా కేసు నమోదు అయినది. పై రెండు కేసులలో జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ విచారణ చేపట్టారు.

## రవాణశాఖలో జూన్ 1 నుంచి కొత్త రూల్స్

**మైనర్లు వాహనం నడుపుతూ పట్టుబడితే 25,000 జరిమానా**

హైదరాబాద్ మే 28 (ప్రజామంటలు):



జూన్ 1 నుంచి కొత్త ట్రాఫిక్ నిబంధనలు అమల్లోకి రానుండగా, భారీగా జరిమానాలు విధించనున్నారు. అతివేగంతో వాహనం నడుపుతూ పట్టుబడితే రూ. 1000 నుంచి రూ. 2000 వరకు జరిమానా కట్టాల్సి ఉంటుంది. లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే రూ. 500 జరిమానా వేస్తారు. మైనర్ వాహనం నడిపితే రూ.25వేలు ఫైన్ వేస్తారు. దాంతో పాటు మైనర్కి 25 ఏళ్ల వయసు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ పొందకుండా ఆంక్షలు విధిస్తారు.



హనుమాన్ జయంతి సందర్భంగా బంజర దొడ్డి హనుమాన్ దేవాలయంలో మన్యుసూక్త నవగ్రహ హవనం జరుగుతుంది. కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ లను ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు కిరణ్ కుమార్ స్వామి



జగిత్యాల అరుణ హాస్పిటల్ లో జిల్లా యూత్ నాయకులు ముద్దసాని అజయ్ శ్రావణి లకు కుమారుడు జన్మించగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం చెరువులో సాయంత్రం ఈతకు వెళ్లిన పల్లె అభిషేక్ అనే డిగ్రీ విద్యార్థి గల్లంతు. వాణీ నగర్ కు చెందిన పల్లె శ్రీనివాస్ కుమారుడు పల్లె అభిషేక్ డిగ్రీ 2వ సం. చదువుతున్నాడు. ఘటన స్థలికి చేరుకుని విద్యార్థి కోసం వెతుకుతున్న ఫైర్ సిబ్బంది.


## అయ్యప్ప స్కానింగ్ సెంటర్‌లో స్కానింగ్ ఆపరేటర్ ప్రశాంత్ వికృత చేష్టలు

**కలెక్టర్ ఆగ్రహం, విచారణకు ఆదేశం**

**నిజామాబాద్ మే 28 (ప్రజామంటలు):**
నిజామాబాద్ లోని అయ్యప్ప స్కానింగ్ సెంటర్ లో స్కానింగ్ ఆపరేటర్ ప్రశాంత్ వికృత చేష్టలు. స్కానింగ్ కు వచ్చే మహిళలు, యువతులను న్యూడ్ గా రహస్యంగా చిత్రీకరిస్తున్న ప్రశాంత్ ముఠా. న్యూడ్ వీడియోలతో మహిళలను బ్లాక్ మెయిల్ చేస్తున్న ఆపరేటర్ ప్రశాంత్. సోషల్ మీడియాలో వైరల్ అయిన ఫోటోలు. బాధిత మహిళ ఫిర్యాదుతో బయటకి వచ్చిన విషయం. ఆపరేటర్ ప్రశాంత్ ను అరెస్ట్ చేసి స్కానింగ్ సెంటర్ కు నోటీసులు జారీ చేసిన వైద్యాధికారులు. దీనిపై నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఆగ్రహం. విచారణ చేపట్టలని అధికార్లకు ఆదేశం.

## అధికారులను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కౌన్సిలర్ బొంగోని వీరన్న

**జమ్మికుంట (ప్రజామంటలు):**



నా పేరు గొడుగు సారయ్య. నా భార్య పేరు గొడుగు ఈశ్వరమ్మ. గ్రామం ధర్మారం. ధర్మారం గ్రామ శివారులో సర్వేనెంబర్ 368 లో ప్రభుత్వ భూమి ఉన్నది. అయితే ఈ సర్వే నంబర్లు కొంత భూమిని మా తాత ముత్తాతల నుండి వ్యవసాయం చేసుకుంటున్నాం. ఈ క్రమంలో 2005 సంవత్సరంలో రెవెన్యూ అధికారులు నా భార్య అయిన ఈశ్వరమ్మ పేరు మీద ఫైనల్ పట్టా సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. దీంతోపాటు 2001 నుండి 2010 వరకు పహానిలో పహానిలో పట్టా కబ్జాకు రావడం జరిగింది. ఇవన్నీ ఆధారాలు ఉన్నప్పటికీ ధర్మారం 1వ, వార్డు కౌన్సిలర్ బొంగోని వీరన్న అనే వ్యక్తి ఇట్టి భూమిని తాను లాక్కునేందుకు చేస్తున్న ప్రయత్నంలో భాగంగా అధికారులను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడు. ఈ సర్వే నంబర్ కు సంబంధించిన ఫైనల్ పట్టా సర్టిఫికెట్, పహాని నకలు, భూమిశిస్తూ రసీదులు ఇందు వెంట జతపరచుచున్నాను. కావున పాత్రికేయ మిత్రులందరికీ ఈ వార్తను ప్రచురించవలసినదిగా మిమ్ములందరినీ సవినయంగా కోరుకుంటున్నాను.

# జూన్ 4న కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ - కౌంటింగ్ కేంద్రం వద్ద సకల ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేయాలి
- ఉ. 8:00 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుతో కౌంటింగ్ ప్రారంభం - ప్రతి రౌండ్ కౌంటింగ్ వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

**జగిత్యాల మే 28 (ప్రజామంటలు):**
జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, జూన్ 4న నిర్వహించు పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ కు సకల ఏర్పాట్లు పూర్తిచేయాలని, కౌంటింగ్ సజావుగా నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఉండేలా చూసుకోవాలని, గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాలకు అనుమతించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా కౌంటింగ్ హాల్ లో నిర్దేశిత రౌండ్ల వారీగా కౌంటింగ్ కట్టు దిట్టంగా పూర్తి చేయాలని, ప్రతి రౌండ్ ముగిసిన తర్వాత సంబంధిత టేబుల్ ల కౌంటింగ్ వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.జూన్ 4న ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కౌంటింగ్ ప్రారంభమవుతుందని, అనంతరం ఈవిఎం యంత్రాల ఓటింగ్ లెక్కింపు







ప్రారంభించాలని అన్నారు. ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ సకాలంలో కౌంటింగ్ ప్రక్రియ ముగిసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా కౌంటింగ్ నిర్వహించే విధంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని, కౌంటింగ్ సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లకు సరిపడ త్రాగునీరు, భోజనం వసతి కల్పించాలని అన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అదేవిధంగా కౌంటింగ్ కేంద్రం వద్ద స్పీడ్ తో కూడిన ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. కౌంటింగ్ సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లు కౌంటింగ్ హాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్ తీసుకొని వెళ్లడానికి వీలులేదని అన్నారు. ప్రతి కౌంటింగ్ కేంద్రం వద్ద ఫలితాలు ప్రకటించేందుకు ప్రత్యేకంగా మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని, ప్రతి రౌండ్ ఫలితాలను ప్రకటించేందుకు ఒక జిల్లా సీనియర్ అధికారిని మీడియా సెంటర్ లో ఇంచార్జి గా నియమించాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో సదుపాయాలను పరిశీలించి కౌంటింగ్ నిర్వహణకు సన్నద్ధంగా ఉన్నట్లు ధృవీకరణ పత్రం సమర్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జిల్లా ఎన్నికల అధికారులకు, రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ఫలితాల ప్రకటన అనంతరం ఈవీఎం యంత్రాలను గోడౌన్ కు తరలించేందుకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేసుకోవాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్లు టి.ఎస్.దివాకర, పి. రాంబాబు, ఆర్డీఓ లు పి. మధుసూదన్, ఆనంద్ కుమార్, శ్రీనివాస్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షాదాబ్ హకీమ్, తదితరులు పాల్గొన్నారు.

# వావ్... 18 ఇంకుడు గుంతలు..!

**- అపార్ట్ మెంట్ లో నీటి కొరత పరార్ - గ్రౌండ్ వాటర్ రీఛార్జ్ తో ఏటా రూ 7 లక్షల మిగులు**




**సికింద్రాబాద్ మే 28 (ప్రజామంటలు):**
ప్రతి వేసవిలో నీటి కొరతతో విసిగి వేసారిన ఓ అపార్ట్ మెంట్ వాసులు ఏకంగా 18 ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని నీటి ఇబ్బందులను అధిగమంచి, అందరికి ఆదర్శంగా నిలిచారు. వివరాలు ఇవి.... సికింద్రాబాద్ బన్సీలాల్ పేట డివిజన్ బోయిగూడ వై జంక్షన్ వద్ద నున్న ఎంఎన్కె విఠల్ సెంట్రల్కోర్టు అపార్ట్ మెంట్ లో మొత్తం 90 ప్లాట్లు ఉండగా, దాదాపు 300 మంది నివసిస్తున్నారు. ప్రతి వేసవిలో నీటి కటకటతో ఇబ్బందులు పడుతూ, ప్రతి ఏడాది వాటర్ ట్యాంకర్ల పైనే ఆధారపడేవారు. ఈ కష్టాలను అధిగమించాలనే సంకల్పంతో అపార్ట్ మెంట్ సంక్షేమ సంఘ ప్రెసిడెంట్ డాక్టర్ జి. హనుమాండ్లు ఆలోచనకు అండగా అపార్ట్ మెంట్ వాసులు నిలిచారు. మూడేండ్ల క్రితం తమ విశాలమైన భవనం ఎంట్రన్స్ లో రెండు ఇంజక్షన్ల బోర్ లు చుట్టూ రెండు భారీ ఇంకుడు గుంతలను ఏర్పాటు చేశారు. వీటికి తోడుగా మరో 16 ఇంకుడు గుంతలను భవనం లోపల నిర్మించారు. దాంతో ప్రతి వర్షాకాలంలో అపార్ట్ మెంట్ ఆవరణలో కురిసిన ప్రతి వాన చుక్క వృధాగా పోకుండా, ఈ 18 ఇంకుడు గుంతల్లోకి వెళ్ళతున్నాయని, దాంతో భూగర్భజలాలు పెరిగి, ఈ వేసవికాలంలో తాము ఒక్క వాటర్ ట్యాంకు ను కూడ కొనుగోలు చేయలేదని ప్రెసిడెంట్ డా.హనుమాన్లు తెలిపారు. గతంలో నైతే ప్రతి ఎండాకాలంలో ఏకంగా ఏడు లక్షల రూపాయల వరకు వాటర్ ట్యాంకర్లకు ఖర్చు అయ్యేదన్నారు. ఇంకుడు గుంతల పుణ్యమాని ఆ ఖర్చు తప్పిందన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణానికి తమ అపార్ట్ మెంట్ వాసులు ఎంతో సహకరించారన్నారు. వర్షాకాలం వస్తున్న నేపద్యంలో ఇటీవల 18 ఇంకుడు గుంతలను శుభ్రం చేసినట్లు ఆయన వివరించారు.

**ప్రెసిడెంట్ గా మరోసారి హనుమాండ్లు**

ఎంఎన్కె విఠల్ సెంట్రల్ కోర్టు అపార్ట్ మెంట్ సంక్షేమ సంఘానికి మంగళవారం జరిగిన ఎన్నికల్లో అద్యక్షులుగా డా. జి. హనుమాండ్లు మరోసారి ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, కార్యదర్శిగా కే. మోహన్ దాస్, కోశాధికారిగా కే.సేతు మాధవరావు, ఉపాధ్యక్షులుగా వి. ఉమాశంకర్, సంయుక్త కార్యదర్శిగా వి. శ్రీనివాసన్ లు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా డా. విజయ్ కుమార్, జీవన్, సుధీర్ బాబు, డా. ధనుంజయ లు ఎన్నికయ్యారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలు

**మూడ్రోజుల వేడుకలకు కెసిఆర్ ఆదేశాలు**

**హైదరాబాద్,మే28:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ ఆదేశాలతో మూడురోజులు వివిధ కార్యక్రమాలు చేపడతారు. జూన్ 1 నుంచి 3వ తేదీ వరకు మూడురోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ఈ వేడుకలను నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మూడురోజుల కార్యక్రమాలను పార్టీ ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న తెలంగాణభవన్‌లో నిర్వహించే ముఖ్య కార్యక్రమానికి కేసీఆర్ హాజరుకానున్నారు. ఈ వేడుకల్లో తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరులను స్మరించుకోనున్నారు. వారి త్యాగాలను గుర్తు చేసుకో నున్నారు. దశాబ్దకాలంపాటు ప్రగతిని సాధించి దేశానికే ఆదర్శంగా తెలంగాణను నిలిపిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని కేసీఆర్ పునరుద్ఘాటించారు. ఈ చారిత్రక సందర్భంలో దశాబ్ది ముగింపు వేడులను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా కార్యకర్తలు, పార్టీ అందించే సూచనలను అనుసరించి ముగింపు వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జూన్ 1న వనివారం గన్‌పార్ అమరవీరుల స్థూపం నుంచి ట్యాంక్‌బండ్‌పై ఉన్న అమరజ్యోతి వరకు రాత్రి 7 గంటలకు క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగాలు చేసిన అమరులకు పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పిస్తారు. జూన్ 2 ఆదివారం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించి దశాబ్ది కాలం గడుస్తున్న నేపథ్యంలో ముగింపు వేడుకల సభను పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన నిర్వహిస్తారు.

# సిఎం జగన్‌పై రాయిదాడి కేసు

## నిందితుడు సతీష్‌కు కండిషనల్ బెయిల్

**విజయవాడ,మే28:** సీఎం వైస్ జగన్ మోహన్ రెడ్డి మీద రాయిదాడి కేసులో నిందితుడు సతీష్ కు విజయవాడ కోర్టు బెయిల్ ఇచ్చింది. విజయవాడలోని 8వ అదనపు జిల్లా న్యాయస్థానంలో నిందితుడు సతీష్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై వాదనలు పూర్తి కావడంతో తీర్పు వెలువరించారు. ప్రతి శని, ఆదివారాల్లో స్థానిక పోలీస్ స్టేషన్‌లో సంతకం పెట్టాలని ఆదేశించింది. ప్రస్తుతం నిందితుడు సతీష్ నెల్లూరు జైల్లో ఉన్నారు. పేపర్ వర్క్ పూర్తి చేసిన తర్వాత ఆయనను విడుదల చేసే అవకాశం ఉంది.సతీష్ అసలు రాయి విసరలేదని పోలీసులు ఈ కేసులో అతన్ని ఇరికించారని సతీష్ తరపు లాయర్ వాదనలు వినిపించారు. అయితే సతీష్ కావాలనే ముఖ్యమంత్రి మీద దాడి చేశారంటూ ప్రభుత్వం తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు. ఇక ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి సతీష్ తరపు లాయర్ వాదనలతో ఏకీభవించి బెయిల్ మంజూరు చేశారు. బస్సు యాత్రలో భాగంగా విజయవాడ లోని డాబాకొట్ల సెంటర్ దగ్గర నిర్వహించిన రోడ్ షోలో సీఎం జగన్ పై రాయి దాడి జరిగింది. ఈ దాడిలో సీఎంకు స్వల్పగాయమైంది. ఈ ఘటనలో జగన్ మోహన్ రెడ్డి ఎడమ కంటిరెప్పపై భాగంలో గాయమైంది. భద్రతా సిబ్బంది వెంటనే అలర్ట్ కావడంతో పాటు వైద్యులు ఆయనకు బస్సులోనే ప్రాథమిక చికిత్స చేసేశారు. దీనిపై అజిత్ సింగ్ నగర్ పోలీసులు స్థానికుడు సతీష్ కుమార్‌అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు.జగన్ పై రాయి దాడి కేసు రాజకీయంగానూ పెను సంచలనం అయింది. తగిలింది చిన్న గాయమే అయినా నేరుగా హత్యాయత్నం కేసు పెట్టడం.. ఆ హత్యాయత్నం వెనుక టీడీపీ నేతలు ఉన్నారని వైసీపీ నేతలు ఆరోపణలు చేయడంతో విషయం ముదిరి పాకాన పడింది. బొండా ఉమ అనుచరుడు అయిన ఓ టీడీపీ కార్యకర్తను పోలీసులు అదుపులోకి తీసుకుని నాలుగైదు రోజులు తమ వద్దే ఉంచుకుని వదిలి పెట్టారు. ఓ రోజు బొండా ఉమను అదుపులోకి తీసుకునేందుకు ఆయన కార్యాలయాన్ని చుట్టముట్టారు. తర్వాత ఏం జరిగిందో కానీ.. పోలీసులు రాజకీయ ప్రమేయంపై పెద్దగా ఆరోపణలు చేయడం లేదు. నిజానికి ఈ రాయి దాడి కేసులో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్క రాయి ఇద్దర్ని ఎలా గాయపరుస్తుందన్న ప్రశ్నలు వస్తున్నాయి. అసలు రాయి దొరకకపోవడం మరో సంచలనంగా మారింది. గతంలో కోడి కత్తి కేసు తరహాలో . ఈ రాయి దాడి కేసు నిందితు? కూడా జైల్లో మగ్గిపోతారేమోనని ఆయన కుటుంబసభ్యులు ఆందోళన చెందారు. బెయిల్ రావడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# పత్తి విత్తనాల కోసం రైతుల ఆందోళన

**పోలీసుల ఆశ్వర్యంలో పంపిణీ**



**ఆదిలాబాద్,మే28:** విత్తనాల కోసం రైతన్నలు అష్టకష్టాలు పడుతున్నారు. ఉదయం నుంచే ఫర్టిలైజర్ షాపుల మందు క్యూలైన్లలో వేచిఉంటున్నారు. అయినా విత్తనాలు దొరక్కపోవడంతో ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తంచేస్తు న్నారు. అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. డిమాండ్ మేర విత్తనాలు సరఫరా చేయడం లేదని, వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తు న్నారని ఆరోపి స్తున్నారు. అదిలా బాద్ జిల్లాలో పత్తి విత్తనాల కొరత రైతులును వేధిస్తుంది. రాశి-2 పత్తి విత్తనాల కోసం రైతులు వారం రోజులుగా పడి గాపులు కాస్తున్నారు. మంగళవారం విత్తనాలు రావడంతో రైతులు విత్తన దుకాణాల వద్ద బారులు తీరారు. ఉదయం 7 గంటల నుంచి ఆదిలాబాద్ లోని దుకాణాల ముందు క్యూ కట్టారు. రైతులు విత్తనాల కోసం అధిక సంఖ్యలో తరలి రావడంతో పోలీసులు పంపిణీ కేంద్రాలకు చేరుకొని విత్తనాల పంపిణీ పరిశీలిస్తున్నారు. పోలీసు బందోబస్తు మధ్య వ్యాపారులు రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్నారు. ఒక్కో రైతుకు రెండు ప్యాకెట్లు మాత్రమే ఇస్తున్నారు. తమకు అవసరమైన విత్తనా లు సరఫరా చేయడం లేదని కేవలం రెండు బ్యాగులు మాత్రమే ఇస్తున్నారు అంట రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. కాగా, పెద్ద సంఖ్యలో రైతులు తరలిరావడంతో గందరగోళం ఏర్పడింది. దీంతో పోలీసులు, రైతులకు మధ్య తోపు లాట చోటుచేసుకున్నది. అన్నదా తలపై పోలీసులు లాఠీచార్జ్ చేశారు. కాగా, జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. మెట్‌పల్లి వ్యవ సాయ కార్యాలయం వద్ద జీలుగు, జను ము విత్తనాల కోసం రైతులు బారులు తీరారు. మూడు కేంద్రాల్లో రైతులకు ఎ ెయ్యి బస్తాల విత్తనాలు మాత్రమే పంపిణీ చేస్తున్నారు. మరో 2500 బస్తాల విత్తనా లు అవసరం ఉంటుందని తెలిపారు.




# బచ్చలమల్లిగా అల్లరి నరేశ్



'ఆ ఒక్కటీ అడక్కు' తర్వాత హీరో అల్లరి నరేష్ తన తదుపరి ప్రాజెక్ట్‌పై దృష్టి పెట్టారు. అల్లరి నరేష్ అప్ కమింగ్ మూవీ 'బచ్చల మల్లి'లో ఇంటెన్స్ రోల్‌లో కనిపించబోతున్నారు. 'సోలో బ్రతుకే సో బెటర్' ఫేమ్ సుబ్బు మంగదేవి దర్శకత్వంలో.. 'సామజవరగమన, ఊరు పేరు భైరవకోన' వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాలను నిర్మించిన హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను తాజాగా మేకర్స్ విడుదల చేశారు. ల్లరి నరేష్ మునుపెన్నడూ చూడని మాస్ అవతార్‌లో మ్యాసీ హెయిర్, గడ్డంతో ఈ ఫస్ట్ లుక్‌లో కనిపిస్తున్నారు. నరేష్ ఇంటెన్స్ సీరియస్ లుక్‌లో రిక్షా మీద కూర్చుని సిగరెట్ తాగుతూ కనిపించారు. బ్యాక్‌గ్రౌండ్‌లో బాణసంచా కాల్చడం, ఫెరోషియస్ దేవుళ్ల గెటప్‌లతో కూడిన కార్నివాల్‌ను గమనించవచ్చు. హై-వోల్టేజ్ ÷ట్ సీక్వెన్స్ అన్నట్లుగా ఉన్న ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్ చూస్తుంటే.. 'బచ్చల మల్లి' సినిమా ఇంటెన్స్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ అనేది అర్థమవుతోంది. అల్లరి నరేష్ సరసన అమృత అయ్యర్ కథానాయికగా నటిస్తోన్న ఈ సినిమాలో రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. గ్రాండ్ స్కేల్‌లో రూపొందుతున్న ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. 'సీతా రామం' ఫేమ్ విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తుండగా.. 'మానాడు, రంగం, మట్టి కుస్తి' చిత్రాలకు పనిచేసిన రిచర్డ్ ఎం నాథన్ డివోపీగా పని చేస్తున్నారు. ఛోటా కె ప్రసాద్ ఎడిటర్, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. ప్రస్తుతం ఈ సినిమా ఆర్‌ఎఫ్‌సిలో వేసిన సెట్‌లో హీరో ఎమోషనల్ జర్నీ 1990 బ్యాక్ డ్రాప్ తాలుకూ సన్నివేశాలను చిత్రీకరణ జరుపుకుంటోంది. ప్రొడక్షన్ పనులు కూడా చివరి దశకు చేరుకున్నట్లుగా మేకర్స్ తెలియజేశారు.

# గుణశేఖర్ కొత్త సినిమా యుఫోరియా !





గత సంవత్సరం 'శాకుంతలం' అనే ఒక పౌరాణిక సినిమా తీసిన గుణశేఖర్ ఆ తరువాత మళ్ళీ ఇప్పుడు ఇంకొక సినిమా అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమా పేరు 'యుఫోరియా' అని పెట్టారు, చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం అవుతుంది అని కూడా ప్రకటించారు. అయితే ఈ సినిమా గురించిన ఇంకెటువంటి వివరాలు చెప్పలేదు. దర్శకుడు గుణశేఖర్ అంటే మామూలుగా వైవిధ్యమైన సినిమాలు తీస్తారు అని ప్రతీతి. 2015లో 'రుద్రమదేవి' అనే ఒక చారిత్రాత్మక సినిమా తీసిన గుణశేఖర్ చాలా కాలంపాటు ఎటువంటి సినిమాలు చెయ్యలేదు. సుమారు ఎనిమిదేళ్ల తరువాత 'శాకుంతలం' అనే ఒక పౌరాణిక సినిమాతో గత సంవత్సరం ప్రేక్షకుల ముందుకు వచ్చారు. సమంత ఇందులో ప్రధాన పాత్ర అయిన శకుంతలగా కనిపించగా, దేవ్ మోహన్ అనే మలయాళం నటుడు దుష్యంతుడుగా వేశారు. దిల్ రాజు ఈ సినిమాకి నిర్మాతగా వ్యవహరించారు, ఈ సినిమా ఫ్లాప్ తో చాలా నష్టపోయారు అని కూడా అంటారు. ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర ఘోర పరాజయం పాలైంది. ఎంతటి పరాజయం అంటే, ఉదయం ఆట పడ్డాక, చాలా చోట్ల సాయంత్రానికి ఈ సినిమా చాలా సినిమా హాల్స్ లో తీసేసారు. అంతటి ఘోరంగా విఫలం అయింది ఈ సినిమా. ఇప్పుడు మళ్ళీ గుణశేఖర్ తన గుణ హ్యాండ్‌మేడ్ ఫిలిమ్స్ బ్యానర్ పై నీలిమ గుణ నిర్మాతగా ఈ 'యూఫోరియా' అనే సినిమా ప్రకటించారు. ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి అని ఆ ప్రకటనలో చెప్పారు. సినిమాలో నటించబోయే నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులకు సంబంధించిన వివరాలను త్వరలోనే తెలియజేస్తామని మేకర్స్ ప్రకటించారు.

## అరుదైన వ్యాధితో బాధపడుతున్న

# నటుడు ఫహద్ ఫాసిల్

మాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చి సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న హీరోల్లో ఒకరు మలయాళ నటుడు ఫహద్ ఫాసిల్. ఇటీవలే ఆవేశం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు. ప్రస్తుతం పాన్ ఇండియా మూవీ లవర్స్ ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న పుష్ప ది రూల్‌లో కీలక పాత్రలో నటిస్తున్నాడు. కొత్తమంగళంలోని పీస్ వ్యాలీ పాఠశాల ప్రారంభోత్సవానికి ఫహద్ ఫాసిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యాడు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు పునరావాసం కల్పించేందుకు తన సహకారం అందించాడు. ఈ సందర్భంగా తన మెంటల్ హెల్త్ గురించి ఫహద్ ఫాసిల్ చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తనకు 41 ఏండ్ల వయసులో ఏడీహెచ్‌డీ అటెన్షన్ డెఫిసిట్ హైపర్‌యాక్టివిటీ డిజార్డర్ ఉన్నట్టు నిర్ధారణ అయిందని చెప్పాడు. ఇది మెదడు పనితీరుపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఈ సమస్య కారణంగా ఎక్కువగా శ్రద్ధ పెట్టలేకపోవడం, కొన్ని సందర్భాల్లో అతిగా ప్రవర్తించడం, తొందరంగా ఆవేశ పడటం లాంటివి తనలో గమనించానని చెప్పాడు. ' ఫహద్ ఫాసిల్ పాఠశాల ఆవరణలో నుంచి వెళుతున్నప్పుడు జబ్బును నయం చేయడం సులభమా అని ఆయనను అడిగాం. ఇది బాల్యంలో నిర్ధారణ అయితే అది సాధ్యమేనన్నారు. 41 ఏళ్ళ వయసులో నిర్ధారణ అయితే అది నయం అవుతుందా అని అడిగితే అప్పుడే తనకు వ్యాధి ఉన్నట్లు వైద్యపరంగా నిర్ధారణ అయిందని చెప్పాడని' స్థానిక మీడియా ఓ కథనంలో రాసుకొచ్చింది. అజాగ్రత్త, హైపర్ యాక్టివిటీ, హైపర్ ఫోకస్, ఇంపల్సివిటీ (ఆకస్మిక నిర్ణయాలు తీసుకోవడం) లక్షణాలు ఏడీహెచ్‌డీ సమస్య ఉన్న వారిలో ప్రధానంగా కనిపిస్తాయి. ఈ పరిస్థితి ఉన్నవారు ఎక్కువగా భిన్నమైన రీతిలో ఆలోచిస్తుంటారు. తమకు ఉన్నట్లు నిర్ధారణ అయినట్లు గతంలో కూడా చాలా మంది నటీనటులు చెప్పారు. ంఆఊఆ రుగ్మత అనేది



సాధారణంగా పిల్లలలో గుర్తించబడిన మానసిక రుగ్మతలలో ఒకటి. ఓ వ్యక్తి ఏడీహెచ్‌డీ ఎలా వస్తుందని చెప్పేందుకు నిర్థిష్ట కారణాలేమి లేవు. ఈ రుగ్మతను దూరం చేసేందుకు థెరపీ, మందులు, మానసిక వైద్య నిపుణులను సంప్రదిండటం చేయాల్సి ఉంటుంది.

# చిరంజీవికి అరబ్ ఎమిరేట్స్ గోల్డెన్ వీసా



దేశంలో రెండు అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్‌ను అందకున్న మెగాస్టార్ చిరంజీవి ఇప్పుడు మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) గోల్డెన్ వీసాను ఆయన అందుకున్నారు. వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి యూఏఈ ప్రభుత్వం ఈ వీసాను అందిస్తుంది. తాజాగా దీన్ని అందుకున్న సినీ ప్రముఖుల లిస్ట్‌లో చిరు చేరారు. దీంతో ఆయనకు అభిమానులు శుభాకాంక్షలు చెబుతున్నారు. పెట్టుబడిదారులు, వ్యవస్థాపకులు, శాస్త్రవేత్తలు, నటులు, అసాధారణ ప్రతిభ కలిగిన గ్రాడ్యుయేట్లకు 10 ఏళ్ల కాలపరిమితితో యూఏఈ ఈ ప్రత్యేక వీసాలను అందిస్తోంది. ఇంతకుముందు.. చిత్ర పరిశ్రమకు చెందిన రజనీకాంత్, షారుక్ ఖాన్, అల్లు అర్జున్, దుల్కర్ సల్మాన్, త్రిష, అమలాపాల్, మోహన్‌లాల్, మమ్ముట్టి, టొవినో థామస్ వంటి స్టార్‌లకు గో÷-డలెన వీసాలను ఇచ్చారు. ప్రస్తుతం చిరంజీవి విశ్వంభర చిత్రంలో నటిస్తున్నారు. వశిష్ట దర్శకత్వంలో సోషియో ఫాంటసీ చిత్రంగా ఇది రూపొందుతోంది. రూ.200 కోట్లతో యు.వి క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తున్నారు. ఇందులో ఐదుగురు హీరోయిన్లు ఉన్నట్లు టాక్. ఇప్పటికే త్రిష, ఆషికా రంగనాథ్‌లను తీసుకున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. సురభి, ఇషాచావ్లా, మీనాక్షి చౌదరి కూడా ఉన్నట్లు టాక్. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 10న ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది.

# మెగా టోర్నీకి ఇది మంచి సన్నాహకంగానే ఉంటుంది



మరో నాలుగు రోజుల్లో మహా సమరం ప్రారంభం కానుంది. జూన్ 2న నుంచి మొదలయ్యే టీ20 వరల్డ్ కప్‌కు అమెరికా-వెస్టిండీస్ ఉమ్మడిగా ఆతిథ్యం ఇస్తున్నాయి. వన్డే వరల్డ్ కప్‌ను తృటిలో చేజార్చుకున్న భారత్ పొట్టి ప్రపంచకప్‌లో హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. ఈ సారి కప్‌ను ముద్దాడాలని పక్కా ప్రణాళికలతో యూఎస్‌ఏలో అడుగుపెట్టింది. అయితే ప్రత్యర్థితో కంటే జట్టు కూర్పుతోనే భారత్ ఎక్కువగా పోరాడాల్సిన పరిస్థితి తలెత్తింది. గాయాల నుంచి కోలుకుని రిషభ్ పంత్, హార్దిక్ పాండ్య తిరిగి రావడంతో జట్టు బలోపేతంగా మారడంతో పాటు గందరగోళంగా ఏర్పడింది. అంతేగాక ప్రపంచకప్‌కు ఎంపిక చేసిన

భారత జట్టులో కొందరు ఫామ్‌లేమితో ఉన్నారు. అలాగే రెండు నెలలు పాటు ఆటగాళ్లు అవిరామంగా క్రికెట్ ఆడారు. మెగా టోర్నీకి ఇది మంచి సన్నాహకంగానే ఉంటుంది. కానీ టీమిండియాలో ఆడే స్థానాల్లో ఫ్రాంచైజీల తరఫున మన ఆటగాళ్లు ఆడలేదు. వన్‌డౌన్‌లో వచ్చే విరాట్ కోహ్లి ఆర్సీబీ తరఫున ఓపెనర్‌గా వచ్చాడు. మిడిలార్డర్‌లో ఆడాల్సిన సంజు శాంసన్ రాజస్థాన్ రాయల్స్‌కు మూడో స్థానంలో బ్యాటింగ్ చేశాడు. ఇక సీఎస్కే తరఫున శివమ్ దూబె నాలుగో స్థానంలో ఆడాడు. కానీ భారత జట్టులో వాళ్లు ఆడే స్థానాలు భిన్నంగా ఉన్నాయి. మరోవైపు దూబె, సూర్యకుమార్ యాదవ్, యశస్వీ జైస్వాల్, హార్దిక్ పాండ్య ఫామ్‌లో లేకపోవడం టీమిండియాను తీవ్రంగా కలవరపెడుతోంది. అయితే ఫామ్ లేకపోయినప్పటికీ ఈ ఆటగాళ్లకు గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌ల వరకు అవకాశం ఇవ్వాలని టీమ్ మేనేజ్మెంట్ ఆలోచిస్తోంది. భారత్ గ్రూప్ దశ నుంచి సూపర్-8కు అర్హత సాధించడం కష్టతరమేమి కాదు. దీంతో గ్రూప్ స్టేజ్‌లోనే జట్టు కూర్పును సిద్ధం చేసుకోవాలని జట్టు యాజమాన్యం భావిస్తోంది. ఈ నేపథ్యంలో సంజు శాంసన్, అక్షర్ పటేల్, యుజువేంద్ర చాహల్, అర్షదీప్ సింగ్‌లను కొన్ని మ్యాచ్‌లకు బెంచ్‌కే పరిమితం చేయాలని ప్లాన్ చేస్తోంది. తుదిజట్టులో సెలక్ట్ అయ్యే మిగిలిన ఆటగాళ్లు అట్టర్ ఫ్లాప్ అయితే సూపర్-8లో ఈ నలుగురికి అవకాశం ఇవ్వాలని భావిస్తోంది. కాగా, గ్రూప్-ఏలో భారత్‌తో పాటు పాకిస్థాన్, ఐర్లాండ్, కెనడా, ఆతిథ్య జట్టు అమెరికా ఉన్నాయి. న్యూయార్క్ వేదికగా జూన్ 5న ఐర్లాండ్‌తో టీమిండియా తమ తొలి మ్యాచ్ ఆడనుంది.

భారత తుది జట్టు (అంచనా):
రోహిత్ శర్మ, యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషభ్ పంత్, శివమ్ దూబె, హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్
టీ20 వరల్డ్ కప్‌కు ఎంపిక చేసిన టీమిండియా:
రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్య (వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్) సంజు శాంసన్ (వికెట్ కీపర్), శివమ్ దూబె, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, యుజువేంద్ర చాహల్, అర్షదీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్
రిజర్వ్ ప్లేయర్లు: శుబ్‌మన్ గిల్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్, అవేష్ ఖాన్.

# టీ20 వరల్డ్ కప్‌లో టీమిండియా విజేతగా నిలుస్తుంది

## ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ ఇయాన్ మోర్గాన్

మరో నాలుగు రోజుల్లో టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. జూన్ 2న మొదలయ్యే ఈ టోర్నీకి అమెరికా-వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. ఈ మహా సమరంలో మునుపెన్నడూ లేని విధంగా ఇరవై దేశాలు బరిలోకి దిగుతున్నాయి. వీటన్నింటినీ అయిదు జట్ల చొప్పున నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్ స్టేజ్‌లో టాప్-2లో నిలిచిన జట్లు సూపర్-8కు అర్హత సాధిస్తాయి. సూపర్-8కు క్వాలిఫై అయిన ఎనిమిది జట్లను మళ్లీ రెండు గ్రూప్‌లుగా ఏర్పాటు చేస్తారు. వీటిలో టాప్-2లో నిలిచిన జట్లు సెమీఫైనల్స్‌కు చేరుతాయి. సెమీస్‌లో గెలిచిన జట్లు జూన్ 29న బార్బడోస్ వేదికగా ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. దాదాపు నెల రోజుల పాటు సాగే ఈ మెగాటోర్నీలో డిఫెండిగ్ ఛాంపియన్ ఇంగ్లండ్, ఆతిథ్య జట్టు వెస్టిండీస్, ఆస్ట్రేలియా, భారత్ ఫేవరేటుగా బరిలోకి దిగుతున్నాయి. అయితే టీ20 వరల్డ్ కప్‌లో టీమిండియా విజేతగా నిలుస్తుందని ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ ఇయాన్ మోర్గాన్ అన్నాడు. భారత జట్టు బలోపేతంగా ఉందని, ఆటగాళ్లు గాయపడినా గెలుస్తుందని పేర్కొన్నాడు. "టోర్నీ అంతటా గాయాలతో బాధపడినా టీమిండియానే విజేతగా నిలుస్తుంది. దానిలో ఎలాంటి సందేహం లేదు. ప్రస్తుతం భారత్ బలం, లోతుగా అద్భుతంగా ఉంది. అంతలా నాణ్యమైన ప్లేయర్లు ఉండటంతో భారత జట్టులో చోటు సంపాదించని వాళ్ల గురించి మాట్లాడుతున్నాం" అని ఇయాన్ మోర్గాన్ తెలిపాడు. కాగా, టీమిండియా గ్రూప్-ఏలో ఉంది.

# కోహ్లి తన స్థాయిని తగ్గించుకోవాలి

## అంబటి రాయుడు





స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై టీమిండియా మాజీ ప్లేయర్ అంబటి రాయుడు తీవ్ర వ్యాఖ్యలను చేస్తూనే ఉన్నాడు. తాజాగా కోహ్లి గురించి మరోసారి విశ్లేషిస్తూ రాయుడు వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. అయితే దీనిపై లైవ్‌లోనే ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్, స్పోర్ట్స్ యాంకర్ మయంతి లాంగర్ తీవ్రంగా తప్పుపట్టారు. ఐపీఎల్-2024లో ఆర్సీబీ-సీఎస్కే ఆఖరి లీగ్ మ్యాచ్ ముగిసిన అనంతరం రాయుడు రచ్చ లేపుతున్నాడు. ప్లేఆఫ్స్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో సీఎస్కేను మట్టికరిపించి బెంగళూరు తదుపరి దశకు దూసుకెళ్లింది. అప్పటి నుంచి చెన్నై మాజీ ప్లేయర్ అంబటి రాయుడు ఆర్సీబీ, కోహ్లిని లక్ష్యంగా చేసుకుంటూ ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నాడు. కోహ్లిని విమర్శించడం, ఆర్సీబీ ఓడిపోతే రాయుడు సంబరాలు చేసుకోవడం గమనార్హం. దీంతో రాయుడు పట్ల నెట్టింట వ్యతిరేకత వస్తుంది. అయితే తాజాగా రాయుడు మరోసారి కోహ్లి గురించి ప్రస్తావించాడు. కోహ్లి తన ఆట స్థాయిని తగ్గించుకోవాలని, అప్పుడే ఆర్సీబీలో యువ క్రికెటర్లు ఒత్తిడి లేకుండా ఆడతారని అభిప్రాయపడ్డాడు. "విరాట్ కోహ్లి అత్యున్న ప్రమాణాలు నెలకొల్పాడు. అయితే తన జట్టులో ఉన్న యువ ఆటగాళ్లకు ఇది కష్టంగా మారుతుంది. ఆ స్థాయిలో ప్రదర్శన వాళ్లు అందుకోలేకపోతున్నారు. ఆ ప్రమాణాలతో కోహ్లి తనలా జట్టు ప్రదర్శన చేయాలని కోరుకుంటున్నాడు" అని రాయుడు అన్నాడు. దానికి కెవిన్ పీటర్సన్ బదులిస్తూ.. అదేమి ప్రతికూలంగా మారదని, యువకులకే మేలే జరుగుతుందని అన్నాడు. రాయుడు స్పందిస్తూ కోహ్లిలా ఎవరూ ఉండలేరని, కానీ కోహ్లిలా అవ్వడానికి ట్రై చేస్తూ భారాన్ని ఎదుర్కొంటారని పేర్కొన్నాడు. ఈ వ్యాఖ్యలతో మయంతి లాంగర్ కూడా ఏకీభవించలేదు. ఆర్సీబీలో యువ ఆటగాడు రజత్ పటిదార్ సత్తాచాటుతున్నాడని తెలిపారు. దానికి అంబటి రాయుడు రియాక్ట్ అయ్యాడు. "రజత్ పటిదార్.. రజత్ పటిదార్ మాత్రమే అవ్వగలడు. కోహ్లి కాలేడు. ఆర్సీబీ మేనేజ్మెంట్ ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి. జట్టులో 11 మంది కోహ్లిలు ఉండలేరు. ఓ కోహ్లి, మిగిలిన పది మంది ఆటగాళ్లు ఉంటారు. వాళ్లకంటూ ఓ ప్రత్యేకత ఉంటుంది. బలాలు,బలహీనతలు ఉంటాయి. ఉన్న వనరులను చక్కగా ఉపయోగించుకునేలా ఆర్సీబీ ప్రయత్నించాలి" "తొలి సీజన్‌లోనే జట్టును గెలిపిస్తారని ఆశించకూడదు. కాస్త సమయం ఇవ్వాలి. మ్యాచ్ విన్నర్‌గా వాళ్లు ఎదిగేలా చూడాలి. ఇక యువకులను ప్రోత్సహించడం, విడిచిపెట్టడం వంటి విషయాల కోసం విరాట్ కోహ్లి తన ప్రమాణాలను తగ్గించుకోవాలి" అని రాయుడు అన్నాడు.

## కొందరు ఆటగాళ్లపై వేటు వేయాలని

# భావిస్తున్న కావ్య మారన్

టోర్నీ ఆద్యంతం విజయాలతో హోరెత్తించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ తుదిమెట్టుపై బోల్తా పడింది. ఫైనల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో ఓటమిపాలై కప్‌ను చేజార్చుకుంది. కనీస పోటీ ఇవ్వకుండానే ప్రత్యర్థికి దాసోహమైంది. అయితే టైటిల్ పోరు మినహా మిగిలిన ఈ సీజన్‌లో ఎస్‌ఆర్‌హెచ్ చేసిన పోరాటం అద్వితీయం. క్రికెట్ ప్రపంచం ఉలిక్కిపడేలా, ప్రత్యర్థులు సలామ్ కొట్టేలా విధ్వంసం నెలకొల్పారు. రికార్డులను బ్రేక్ చేస్తూ చరిత్రను తిరగరాస్తూ పోరాడారు. అయితే ఈ సీజన్‌లో సన్‌రైజర్స్‌కు ఎన్నో సానుకూలాంశాలతో పాటు ప్రతికూలాంశాలు ఉన్నాయి. గత సీజన్‌లో ఎస్‌ఆర్‌హెచ్ పేలవ ప్రదర్శన చేసింది. 2023లో పాయింట్ల పట్టికలో అట్టడుగన నిలిచింది. ఆ తర్వాత కీలక ఆటగాళ్లను కొనుగోలు చేసి ఈ ఏడాది రన్నరప్‌గా నిలిచింది. అయితే విజేతగా నిలవడానికి జట్టును మరింత సానబెట్టేలా ఎస్‌ఆర్‌హెచ్ మేనేజ్మెంట్ భావిస్తుంది. ఫైనల్ ఓటమి బాధతో ఫ్రాంచైజీ కోఓనర్ కావ్య మారన్ కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో కొందరు ఆటగాళ్లపై వేటు వేయాలని భావిస్తున్నారు. జట్టుకు భారంగా ఉన్న ఆటగాళ్లను వదిలిపెట్టాలని నిర్ణయించుకున్నారు. ఈ సీజన్‌లో దారుణంగా విఫలమైన అబ్దుద్ సమద్‌పైనే తొలి వేటు పడనున్నట్లు తెలుస్తుంది. బెంగళూరు వేదికగా జరిగిన ఆర్సీబీ మ్యాచ్ మినహా ఒక్క మ్యాచ్‌లో కూడా చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేదు. కీలక మ్యాచ్‌ల్లో తడబడ్డాడు. క్వాలిఫయిర్-1లో 16 పరుగులు, క్వాలిఫయిర్-2లో డకౌట్, ఫైనల్‌లో కేవలం నాలుగు పరుగులే చేశాడు. తుది జట్టు కూర్పులో ఇమడని ఆటగాళ్లను కూడా వదిలిపెట్టాలని ఫ్రాంచైజీ ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. అభిషేక్ శర్మ, రాహుల్ త్రిపాఠి, ట్రావిస్ హెడ్ ఓపెనర్లుగా ఉండటంతో ఎక్కువగా అవకాశాలు దక్కని మయాంక్ అగర్వాల్‌కు సన్‌రైజర్స్ గుడ్‌బై చెప్పనుంది. అలాగే విదేశీ స్టార్ ప్లేయర్లు ఎయిడెన్ మార్క్‌రమ్, గ్లెన్ ఫిలిప్స్, మార్కో జేన్సన్, యువ క్రికెటర్లు అన్మోల్ ప్రీత్ సింగ్, సన్వీర్ సింగ్, ఉమ్రాన్ మాలిక్‌ను విడిలిపెట్టనున్నట్లు తెలుస్తోంది.

# ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో సంచలనం

## - కెసిఆర్‌కు తెలిసే లిక్కర్ స్కామ్ వ్యవహారం - కోర్టుకు తెలియచేసిన ఇడి

**న్యూఢిల్లీ,మే2:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో సంచలనం నమోదు అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ స్కాం మొత్తం కేసీఆర్‌కు తెలిసే జరిగిందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ అధికారులు కోర్టుకు చెప్పడం సంచలనంగా మారింది. ఢిల్లీలోని కేసీఆర్ అధికారిక నివాసంలో కవిత తన టీం సభ్యులను కేసీఆర్‌కు పరిచయం చేశారని.. ఈ సందర్భంగా లిక్కర్ వ్యాపారం గురించి వారి వద్ద నుంచి కేసీఆర్ అడిగి తెలుసుకున్నారని ఈడీ తెలిపింది. కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టులో వాదనల సందర్భంగా ఈడీ కేసీఆర్ ప్రస్తావనను తీసుకు వచ్చింది.ఢిల్లీ అధికారిక నివాసంలోనే లిక్కర్ స్కాం భాగస్వాములను కేసీఆర్‌కు పరిచయం చేసిన కవిత.ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో కీలక నిందితుడుగా ఉన్న గోపీ కుమరన్.. ఈ స్కాంలో కేసీఆర్ పాత్రపై స్పష్టంగా రికార్డు చేశారని ఈడీ తెలిపింది. కేసీఆర్ అధికారిక నివాసంలో జరిగిన భేటీలో మద్యం వ్యాపారంలో వివరాలతో పాటు లంచంగా ఇచ్చిన డబ్బులు.. ఇతర వివరాల గురించి మాట్లాడుకున్నారని ఈడీ స్పష్టం చేసింది. ఈడీ వాదనలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాలలోనూ సంచలనంగా మారనున్నాయి. ఢిల్లీ లిక్కర్ స్కాం వెలుగులోకి వచ్చినప్పటి నుండి ఎప్పుడూ కేసీఆర్ అనే పేరు ప్రస్తావన రాలేదు. ఈ వ్యవహారం అంతా కేసీఆర్‌కు తెలియదనే అనుకున్నారు. కేసు బయటకు వచ్చిన తర్వాత ఓ సందర్భంలో కవితపై కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారని మీడియాలో ప్రచారం జరిగింది. అయితే ఈ కేసు విషయంలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా కవితకు అండగా నిలిచింది. న్యాయపరమన సాయం అందించింది. మొదట్లో ఈడీ విచారణకు పిలిచినప్పుడు అరెస్ట్ చేయకుండా న్యాయపరమైన అన్ని అవకాశాలను ఊపయోగించుకున్నారు. అన్నీ కేసీఆర్ కనుసన్నల్లోనే జరిగినప్పటికీ.. ఎప్పుడూ ఆయన పేరు తెర ముందుకు రాలేదు. అనూహ్యంగా ఈడీ .. ఈ స్కాం గురించి మొత్తం ముందే కేసీఆర్‌కు తెలుసని వాదించడం అనూహ్యంగా మారింది. గోపికుమరన్ అనే నిందితుడు... ఎప్పుడో తన వాంగ్మూలంలో స్పష్టంగా రికార్డు చేసి ఉంటే ఇప్పటి వరకూ ఏ దశలోనూ ఆ విషయాన్ని కోర్టులకు చెప్పడం లేదా.. మరో విధంగా బయటకు తెలిసేలా చేయకపోవడం రాజకీయవర్గాలను ఆశ్చర్య పరుస్తోంది. ఈడీ ఆషామాషీగా కేసీఆర్ ప్రస్తావన తీసుకు వచ్చి ఉండదని.. ఖచ్చితంగా ఆయనను ప్రశ్నించే అవకాశాలు ఉన్నాయని అందుకే కోర్టు ముందు పెట్టారన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. మార్చి పదిహేనో తేదీన ఈడీ అధికారులు కవితను అరెస్టు చేశారు. అప్పట్నుంచి జైల్లోనే ఉన్నారు. బెయిల్ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా కేసీఆర్ పేరు బయటకు రావడంతో బీఆర్ఎస్‌లోనూ గందరగోళం ఏర్పడే పరిస్థితి కనిపిస్తోంది.



# సన్నబియ్యం టెండర్ల రద్దు

## - విపక్షాల పోరుతోనే రద్దు నిర్ణయం - మాజీమంత్రి జగదీశ్ రెడ్డి




**హైదరాబాద్,మే28 :** సన్నబియ్యం టెండర్ల వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగింది. సన్న బియ్యం టెండర్లను రద్దు చేసినట్టు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తమ వద్ద ఉన్న సన్నధాన్యంతో బియ్యం సరఫరా చేస్తామని పేర్కొన్నారు. దీంతో భారీ కుంభకోణానికి అడ్డుకట్ట పడిందని, ప్రభుత్వానికి భారీ మొత్తంలో నష్టం తప్పినట్టయిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కావాలనే టెండర్లలో ఎక్కువ ధరలు కోట్ చేశారని మాజీమంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. టెండర్లు కావాలనే వేశారని, ఆరోపణలు రావడంతో రద్దుచేశారని అన్నారు. ఇటీవల గురుకులాలతోపాటు మధ్యాహ్న భోజనం పథకం కోసం 2.20 లక్షల టన్నుల సన్న బియ్యం కొనుగోలుకు పౌరసరఫరాల సంస్థ టెండర్లు పిలిచింది. టెండర్లలో నాలుగు సంస్థలు పాల్గొని బిడ్ దాఖలు చేశాయి. ఆయా కంపెనీలు రింగ్ అయినట్టుగా ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నాలుగు సంస్థలు కూడా దాదాపు ఒకే ధరను కోట్ చేయడం గమనార్హం. ఒక్కో సంస్థ కేవలం 10 పైసల తేడాతో బిడ్ దాఖలు చేసినట్టు తెలిసింది. సగటున కేజీకి రూ.57 చొప్పున ధర కోట్ చేశాయి. టెండర్లను బహిర్గతం చేసిన తర్వాత ధరపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. బహిరంగ మార్కెట్‌లోనే రూ.42-45 మధ్య కేజీ సన్న బియ్యం లభించే పరిస్థితి ఉంటే, రూ.57కు కొనుగోలు చేయాలన్న పౌరసరఫరాల శాఖ నిర్ణయంపై విమర్శలు వెల్లువెత్తాయి. టెండర్ల మాటున రూ.330 కోట్ల కుంభకోణం జరుగుతున్నదంటూ బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఆరోపించారు. ప్రతిపక్షాల నుంచి ఆరోపణలు వెల్లువెత్తడం, ప్రజల్లోనూ దీనిపై తీవ్ర వ్యతిరేకత వస్తుండటంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగింది. ఈ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి కూడా సీరియస్ అయినట్టు తెలిసింది. వెంటనే సన్నబియ్యం కొనుగోలు టెండర్లను రద్దు చేయాలని అదేశించినట్టు సమాచారం. దీంతో అధికారులు టెండర్లను రద్దు చేశారు. అందుబాటులో ఉన్న ధాన్యం అమ్మేసి, బియ్యం కొనుగోలు చేయాల్సిన అవసరం ఏమిటనే ప్రశ్నలు వినిపించాయి. దీంతోపాటు ధాన్యం టెండర్లలో పాల్గొని టెండర్ దక్కించుకున్న సంస్థలే బియ్యం టెండర్లలో పాల్గొనడంపై అనుమానాలు వ్యక్తమయ్యాయి.

# ఆదిలాబాద్‌లో రైతన్నలపైన లాఠీచార్జి

## - రాజకీయాలు పక్కన పెట్టి రైతులను ఆదుకోండి

## - సిఎం రేవంత్ రాజకీమయ పర్యటనలతో కాలం గడిపేస్తున్నారు - బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,మే28:** ఆదిలాబాద్‌లో రైతన్నలపైన లాఠీచార్జిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. రైతన్నలపైన దాడి చేసిన ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతన్నలపైన దాడులు జరుగుతుంటే ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం, ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉండడం సిగ్గుచేటు అని కేటీఆర్ మండిపడ్డారు. రాజకీయాలు పక్కన పెట్టి రైతన్నల సమస్యలను పట్టించుకోవాలని ముఖ్యమంత్రికి కేటీఆర్ సూచించారు. ఐదు నెలల్లోనే రాష్ట్రం వ్యవసాయ సంక్షోభంలో కూరుకుపోవడం ముమ్మాటికి ప్రభుత్వ పరిపాలన వైఫల్యమే. రాష్ట్రంలో రైతన్నల సమస్యలపైన ముఖ్యమంత్రి వెంటనే ఒక ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించాలి. రైతన్నలపైన లాఠీచార్జ్ చేసిన అధికారులపైన కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతన్నలపైన ప్రభుత్వ దాడులు ఇలానే కొనసాగితే బీఆర్ఎస్ పార్టీ ఊరుకోదని కేటీఆర్ హెచ్చరించారు.విత్తనాల కోసం బారులు తీరిన రైతన్నలపై లాఠీచార్జ్ అత్యంత దారుణం అన్న కేటీఆర్, ఇది రైతన్నలపైన ప్రభుత్వ దాడి అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లో రాష్ట్ర వ్యవసాయాలను ముఖ్యంగా రైతన్నల పరిస్థితి పూర్తిగా దిగజారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతన్నలకు కావాల్సిన సాగునీటి నుంచి మొదలుకొని, రైతుబంధు పెట్టుబడి సహాయం వరకు, చివరికి కనీసం విత్తనాలు అందించలేని దుర్మార్గపూరిత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మార్పు తెస్తాం, ప్రజాపాలన అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ రైతన్నలపైన లాఠీఛార్జ్ పేరుతో దాడులు చేయడమే కాంగ్రెస్ పార్టీ తీసుకువస్తామన్న మార్పా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్ర రైతాంగం ఎలాంటి ఆందోళన పడకుండానే విత్తనాలు, ఎరువులు, 24 గంటల ఉచిత విద్యుత్తు ఇలా తమకు కావాల్సిన అన్నింటిని సాఫీగా అందుకున్నదని, కేవలం 5 నెలల్లోనే పరిస్థితి పూర్తిగా తారుమారు అయిందన్నారు. ఇది పూర్తిగా ప్రభుత్వ పరిపాలన వైఫల్యం అని కేటీఆర్ మండిపడ్డారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రైతన్నలు పండించిన ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైంది, మరోవైపు విత్తనాలు కూడా అందించలేని నిస్సహాయ స్థితికి చేరుకుందని కేటీఆర్ విమర్శించారు. ాష్ట్ర ప్రభుత్వం రైతన్నలపై చేసిన లాఠీ చార్జ్ పట్ల వెంటనే క్షమాపణ చెప్పాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, వ్యవసాయ వ్యవసాయ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ఈ సందర్భంలో, ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారం పేరిట, ఢిల్లీ పర్యటన పేరిట రైతాంగాన్ని పట్టించుకోకపోవడం పైన కేటీఆర్ మండిపడ్డారు. ఇప్పటికైనా రాజకీయాలు పక్కన పెట్టి రైతు సమస్యల పైన దృష్టి సారించాలని సూచించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు వ్యవసాయ శాఖ మంత్రి రాష్ట్రంలో విత్తనాల కొరత, పంపిణీ, ప్రభుత్వ వైఫల్యంపైన వెంటనే ఒక ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి రైతన్నల కష్టాలు తొలగించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈరోజు రైతన్నలపైన లాఠీ చార్జ్ చేసిన పోలీస్ అధికారుల పైన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కేటీఆర్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రైతన్నలపైన ప్రభుత్వం ఇలా లాఠీ చార్జీల పేరుతో దాడులకు పాల్పడితే ఊరుకునేది లేదని? రాష్ట్ర రైతన్నలకు అండగా ఉంటామని, అవసరమైతే పార్టీ తరఫున విస్తృతమైన నిరసనగా కార్యక్రమాలకు పిలుపునిస్తామని కేటీఆర్ ప్రభుత్వానికి హెచ్చరించారు.

## నరేంద్రమోడీకి ప్రజలతో సంబంధం లేదు

### కేవలం పరమాత్మతోనే ఆయనకు బంధం

### ఎన్నికల ప్రచారంలో రాహుల్ ఎద్దేవా

**లక్నో,మే28:** దేశ ప్రజలకు సేవ చేసేందుకు ఆ పరమాత్మే తనను పంపారని ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. మంగళవారం ఉత్తరప్రదేశ్‌లోని డియోరియాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహల్ మాట్లాడుతూ.. 'మనలో ప్రతి ఒక్కరూ జీవసంబంధమైన వారు. కానీ నరేంద్ర మోడీ జీవసంబంధమైన వారు కాదు. సేవ చేయడానికి ఆయనను పరమాత్మ పంపారు. అయితే రైతులు, కార్మికులకు సేవ చేసేందుకు పరమాత్మ ప్రధాని నరేంద్ర మోడీని పంపలేదు. కానీ అంబానీ, అదానీలకు సాయం చేయడానికే పరమాత్మ ఆయనను పంపారు' అని ఆయన ఎద్దేవా చేశారు.

## పాట్నా కాలేజీలో దారుణం

### పాత కక్షలతో విద్యార్థి హత్య

**పాట్నా,మే28:** పాట్నా కాలేజీలో దారుణం జరిగింది. బీఎన్ కాలేజీలో ఒకేషనల్ కోర్సులో ఇంగ్లీస్ చదువుతున్న థర్డ్ ఇయర్ విద్యార్థి హర్ష్ రాజ్(22)ను ముసుగులు ధరించిన 10-15 మంది దుండగులు కర్రలతో కొట్టి హతమార్చారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి ప్రధాని నిందితుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. గతేడాది దాండియా సందర్భంగా జరిగిన గొడవకు చెందిన పాత కక్షతో యువకుడి జీవితాన్ని అగంతకులు బలి తీసుకున్నట్లుగా పోలీసులు భావిస్తున్నారు. సోమవారం పరీక్ష రాయడానికి సుల్తాన్‌గంజ్ లా కాలేజీకి రాగా.. అక్కడ ముసుగులు ధరించిన దుండగులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. కర్రలతో తీవ్రంగా గాయపరిచారు. సమాచారం అందుకున్న పోలీసులు.. సంఘటనాస్థలికి చేరుకుని హుటాహుటినా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ హర్ష్ రాజ్ ప్రాణాలు వదిలాడు.గతేడాది దసరా సందర్భంగా జరిగిన దాండియా కార్యక్రమంలో జరిగిన గొడవతో ఈ దాడి జరిగిందని పోలీసులు తెలిపారు. రెండు గ్రూపుల మధ్య ఘర్షణ జరిగిందని.. ఆ సమయంలో ఉద్రిక్తత చోటుచేసుకుందన్నారు. ఆ నాటి ఘర్షణే ఈ హత్యకు దారితీసిందని పేర్కొన్నారు. 302 సెక్షన్ (హత్య) కింద కేసు నమోదు చేసినట్లు సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. ఈ కేసును విచారించేందుకు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌ని ఏర్పాటు చేసామని పేర్కొన్నారు. ఇక ప్రధాన నిందితుడు చందన్ యాదవ్ నేరాన్ని అంగీకరించాడని తెలిపారు. మిగతా నిందితుల్ని పట్టుకునేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ దాడికి జరిగిన ప్రదేశంలోని సీసీ కెమెరాలలోని ఫుటేజీని పోలీసులు సేకరిస్తున్నారు. బాధితుడ్ని దుండగులు కర్రలతో కొట్టినట్లుగా వీడియోలో కనిపించింది. విజువల్స్‌లో ఉన్న మిగతా నిందితుల్ని కూడా పట్టుకుంటామని వెల్లడించారు. విద్యార్థి హత్య బాధాకరమని బీహార్ మంత్రి అశోక్ చౌదరి తెలిపారు. దోషుల్ని కఠినంగా శిక్షిస్తామని ప్రకటించారు.ఈ ఘటనపై నితీష్ కుమార్ నేతృత్వంలోని బీజేపీ-జేడీయూ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఇది చాలా దురదృష్టకరమని.. ఎన్‌డీఏ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి శాంతిభద్రతలు రోజురోజుకు దిగజారిపోతున్నాయని ధ్వజమెత్తాయి. పరిపాలన చేతగావడం లేదని%ా% దోషులను త్వరగా అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రతిపక్ష నాయకుడు తేజస్వి యాదవ్ డిమాండ్ చేశారు.

## 400 సీట్లు కాదు.. 200 తెచ్చుకోండి చూద్దాం

### మోడీ ప్రకటనలపై ఖర్గే మండిపాటు

**అమృత్‌సర్,మే28** భారతీయ జనతా పార్టీ 'అబ్ కీ బార్ 400 పార్' నినాదంతో ఈసారి ఎన్నికల్లో దిగడం, ఇంతవరకూ జరిగిన ఆరు విడతల ఎన్నికలో దాదాపు లక్ష్యానికి చేరుకున్నామని క్లెయిమ్ చేసుకోవడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మంగళవారంనాడు స్పందించారు. 400 సీట్ల క్లెయిమ్ 'బక్వాస్' అని కొట్టిపారేశారు. ఆ పార్టీకి 200 సీట్లు కూడా దాటవని చెప్పారు.అమృత్‌సర్‌లో మంగళవారంనాడు జరిగిన మీడియా సమావేశంలో ఖర్గే మాట్లాడుతూ, గత ఎన్నికలతో పోల్చుకుంటే ఈ ఎన్నికల్లో బీజేపీ సీట్లు తగ్గుతాయని, కాంగ్రెస్, 'ఇండియా' కూటమి లబ్ది పొందుతుందని చెప్పారు. అలాంటప్పుడు 400 సీట్లకు పైగా గెలుచుకుంటామని ఏ ఆధారంతో వాళ్లు (బీజేపీ) చెబుతున్నారని ప్రశ్నించారు. 'మీరు (సీట్లు) తగ్గుతూ మేము పెరుగుతున్నాం. 400 సీట్లు మాట మరిచిపోండి. అదంతా నాన్సెన్స్. మీరు కనీసం ప్రభుత్వాన్ని కూడా ఏర్పాటు చేయలేరు. మీకు 200 సీట్లకు మించి రావు' అని ఖర్గే స్పష్టం చేశారు.

## అధికారి హత్యకేసులో దేరాబాబాకు ఊరట

### నిర్దోషిగా ప్రకటించిన హర్యానా కోర్టు

**చంఢగీఢ్,మే28(ఆర్ఎన్ఎ):** గుర్మీత్ రాం రహీం సింగ్ (డేరా బాబా)కు భారీ ఊరట లభించింది. ఓ మాజీ అధికారి హత్య కేసులో దేరాబాబాను నిర్దోషిగా హర్యానా కోర్టు మంగళవారం ప్రకటించింది. హర్యానాలోని సిర్సాలో ఉన్న డేరా సచ్చా సౌదా ఆశ్రమం మాజీ అధికారి రంజిత్ సింగ్ జులై 10, 2002న హత్యకు గురయ్యారు. ఈ హత్య కేసులో డేరా బాబాతోపాటు, మరో నలుగురిపై తానేసర్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. 2003లో ఈ హత్యకేసును విచారణ దర్యాప్తు చేయాలని చండీగఢ్ హైకోర్టు సిబిఐను ఆదేశించింది. విచారణ అనంతరం దేరాబాబాతోపాటు జస్బీర్ సింగ్, సబ్దిల్‌సింగ్, క్రిషన్‌లాల్, అవతార్‌సింగ్‌లకు సిబిఐ ప్రత్యేకకోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఈ శిక్షను దేరాబాబా హైకోర్టులో సవాల్ చేశారు. ఈరోజు హైకోర్టు ఇచ్చిన తీర్పుతో రంజిత్‌సింగ్ హత్యకేసులో 21 ఏళ్ల సుదీర్ఘకాలం తర్వాత దేరాబాబా నిర్దోషిగా తేలారు.

## మండి బిర్యానీ తిని కుటుంబమంతా ఆస్పత్రి పాలు

### షాద్‌నగర్‌లో ఫ్యామిలీ రెస్టారెంట్ ఘటన

**షాద్‌నగర్,మే28:** ఫంక్షన్, ఈవెంట్ ఏదైనా సరే.. బిర్యానీ చాలా కామన్ అయిపోయింది. పుట్టినరోజు, పెళ్లిరోజులకే కాదు.. ప్రమోషన్ వచ్చినా బిర్యానీనే.. క్రికెట్ లో ఫేవరెట్ టీమ్ గెలిచినా బిర్యానీనే. పరీక్షలు పాసైతే బిర్యానీ.. ఫెయిలైనా ఆ బాధలోనూ బిర్యానీనే తింటున్నారు. ప్రతిదానికి బిర్యానీనే తింటుండటానికి తోడు.. కుప్పలు తెప్పలుగా బిర్యానీ సెంటర్లు వెలిశాయి. నాణ్యత లేని ఆహారం, వ్యాపారంలో లాభమే ప్రధాన ధ్యేయంగా.. నిల్వ ఉంచిన, కుళ్లిన ఆహారాలను పెడుతుండటంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. తాజాగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో ఒక కుటుంబం మండి బిర్యానీ తిని అనారోగ్యం పాలైంది. పెళ్లిరోజును సెలబ్రేట్ చేసుకునేందుకు ఓ వ్యక్తి తన కుటుంబంతో కలిసి ఒక ఫ్యామిలీ రెస్టారెంట్ కు వెళ్లాడు. అక్కడ అందరూ మండి బిర్యానీ ఆర్డర్ చేసి తిన్నారు. అంతా బానే ఉంది. కానీ కొద్దసేపటికే వారందరికీ వాంతులు, విరోచనాలు మొదలయ్యాయి. ఎలాగొలా ఆస్పత్రిలో చేరారు. అప్పరెడ్డిగూడా గ్రామం కావాలి నరేందర్ కుటుంబానికి ఎదురైన పరిస్థితి ఇది. మే 22న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. బుధవారం రాత్రి 9 గంటలకు నరేందర్ తన ఫ్యామితో కలిసి షాద్ నగర్ లో ఉన్న సాయిబాబా ఫ్యామిలీ రెస్టారెంట్ కు వెళ్లి.. ఎంచక్కా మండి బిర్యానీ తిన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే విజయం

### దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం

### బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వెల్లడి

**ఖమ్మం,మే28:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. ఇప్పటివరకు జరిగిన నాలుగు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులే గెలిచారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీని గ్రాడ్యుయేట్స్ తిరస్కరించారని వెల్లడించారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలువబోతున్నారని స్పష్టం చేశారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, పార్టీ నాయకులతో కలిసి ఆయన ఖమ్మంలో మీడియాతో మాట్లాడారు. రాకేశ్ రెడ్డికి మద్దతు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మోసకారి అని ప్రజలకు తెలిసిపోయిందన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణ పట్ల బాధ్యత, అవగాహన లేని సీఎం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. తెలంగాణ చిహ్నం మారిస్తే ప్రజల బతుకులు మారవని ఆగ్రహం వ్యక్తంచేశారు. గొలుసుకట్టు చెరువులకు రూపకల్పన చేసిందే కాకతీయ రాజులన్నారు. తెలంగాణ అభివృద్ధికి గోల్కొండ నవాబులు చేసిన కృషిని మరువొద్దని సూచించారు. కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేసే దమ్ము ఎవరికీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంత వరకు కేసీఆర్ పేరు నిలిచి ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్టాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిందే కేసీఆరేనని చెప్పారు.

## పాక్ పేరు చెబితేనే కాంగ్రెస్‌కు వణుకు

### ఆక్రమిత కాశ్మీర్‌పై మాట్లడడంలో వెనకంజ

### ఒడిషా ఎన్నికల ప్రచారంలో హోంమంత్రి అమిత్ షా

**భువనేశ్వర్,మే28:** పాక్ ఆక్రమిత కాశ్మీర్ విషయంలో కాంగ్రెస్ పార్టీ మాట్లాడట్లేదని.. పాకిస్థాన్ అంటే ఆ పార్టీ భయపడుతోందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సంచలన విమర్శలు చేశారు. ఒడిశాలోని జాజ్‌పూర్‌లో ఎన్నికల ర్యాలీలో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్‌లో అణుబాంబు ఉందని చెబుతోంది. పీఓకే గురించి మాట్లాడొద్దని అంటోంది. నవీన్ బాబు (ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్), రాహుల్ బాబా (కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ) పీఓకే విషయంలో భయపడుతున్నారు. పీఓకే భారత్‌కి చెందింది దాన్ని మేం వెనక్కి తీసుకుంటాం' అని షా స్పష్టం చేశారు. లక్షలాది మంది ఒడిశా యువకులు పని వెతుక్కుంటూ ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారని పేర్కొన్న హోంమంత్రి, డబల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటయ్యాక యువత వేరే చోట ఉద్యోగాల కోసం వెళ్లాల్సిన అవసరం లేకుండా పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. 147 మంది సభ్యుల అసెంబ్లీలో 75 సీట్లకు పైగా సాధించడం ద్వారా రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని షా ధీమా వ్యక్తం చేశారు. జూన్ 4 తర్వాత ఒడిశా నవీన్ మాజీ సీఎం అవుతారని(ఔజీల।ని ఖజీబినిజీతీ) షా ఎదురు దాడి చేశారు. రాష్ట్రంలోని 21 లోక్‌సభ స్థానాల్లో 17 స్థానాలను కాషాయ పార్టీ గెలుచుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.'జూన్ 4న నవీన్ బాబు ముఖ్యమంత్రిగా ఉండరు. మాజీ సీఎం అవుతారు. ఒడిశాలో 17 లోక్‌సభ స్థానాలు, 75 అసెంబ్లీ నియోజకవర్గాలను బీజేపీ గెలుచుకోవడం ఖాయం' అని షా అన్నారు. తదుపరి ముఖ్యమంత్రి ఒడియాలో అనర్గళంగా మాట్లాడగలరని, రాష్ట్ర భాష, సంస్కృతీసంప్రదాయాలను అర్థం చేసుకునే వ్యక్తిని బీజేపీ ముఖ్యమంత్రిగా ప్రకటిస్తుందని తెలిపారు.

## పోస్టల్ బ్యాలెట్ లెక్కింపులో ఇసి సడలింపులు

### అభ్యంతరం వ్యక్తం చేసిన వైసిపి నేత పేర్ని నాని

**అమరావతి,మే28:** పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో నిబంధనలను సడలిస్తూ సీఈవో ప్రత్యేక గైడ్‌లైన్స్ ఇవ్వడం పట్ల వైసీపీ నేత పేర్ని నాని అభ్యంతరం వ్యక్తం చేశారు. అన్ని రాష్ట్రాలకు పోస్టల్ బ్యాలెట్ కవర్లు, 13ఏ, 13బీ నిబంధనలను పంపించారని తెలిపారు. గెజిటెడ్ అధికారి సంతకం పెట్టి స్టాంప్ వేయాలని.. స్టాంప్ లేకపోయినా, చేత్తో రాయకపోయినా సరే ఆమోదించబోమని చెప్పారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు కొత్తగా అలా స్టాంప్ వేయకపోయినా.. చేత్తో రాయకపోయినా సరే ఆమోదించాలని అన్నారని తెలిపారు. దేశంలోని ఏ రాష్ట్రంలో నిబంధన ఏపీలోనే ఎందుకు తీసుకొచ్చారని ప్రశ్నించారు.

÷ళింద్ర ఎన్నికల సంఘంలో లేని సడలింపులు ఇక్కడే ఎందుకు ఇచ్చారని పేర్ని నాని ప్రశ్నించారు. ఈసీ నిబంధనల వల్ల ఓటు రహస్యత ఉండదని అభిప్రాయపడ్డారు. ఒక పార్టీ కోరగానే ఇలాంటి గైడ్‌లైన్స్ ఎలా ఇస్తారని నిలదీశారు. ఎక్కడా లేని సర్క్యులర్ ఇవ్వడం ఎంత వరకు సమంజసమని అడిగారు. ఈ నిబంధనలపై పునరాలోచించాలని కోరారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com